# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త

సోమవారం 23, సెప్టెంబర్ 2024 16 పేజీలు




## దళారులకు కొమ్ముకాస్తున్న మార్కెట్ !

మళ్లీ నష్టపోతున్న పెసర రైతులు

వ్యవసాయశాఖ మంత్రి ఇలాకాలో

అధికారుల అడ్డగోలు తీరు

మద్దతు ధర లభించకుండా

ప్రైవేటు దళారుల వైపు

నెట్టేస్తున్నారు...!

9వ పేజీలో...



# కాని పెళ్లికి.. కట్నాలు

భద్రాద్రి ఏజెన్సీలో బడా మోసం

ఇసుక ర్యాంపుల పేరుతో రూ.7కోట్లు వసూళ్లు

ఇద్దరు ఖాకీలకూ "క్షవరం"

బాధితుల్లో మరో ఇద్దరు ప్రభుత్వ అధికారులు

లక్షల్లో పెట్టుబడులు పెట్టి చేతులు కాల్చుకున్న వ్యాపారులు

అంతా ఉత్తిదేనని తెలిసి

బావురుమంటున్న బాధితులు

"అలూ లేదు చూలు లేదు కొడుకు పేరు సోమలింగం" అన్న సామెతను తలపిస్తూ భద్రాచలం ఏజెన్సీలో బడా మోసం ఒకటి వెలుగుచూసింది. ఇసుక ర్యాంపుల పేరుతో రూ.7కోట్లకు పైగా వసూళ్లు చేసి చెతులెత్తేసిన ఓ సంఘ నాయకుడి వ్యవహారం ఇప్పుడు ఏజెన్సీ వ్యాప్తంగా గుప్పమంటోంది. ఇసుక ర్యాంపుల్లో వాటా కలిస్తే భారీగా లాభాలు వస్తాయనే ఆశతో ఇద్దరు పోలీసు అధికారులు సైతం చేతులు కాల్చుకున్నట్లు తెలుస్తోంది. వరంగల్ ప్రాంతంలో పనిచేస్తున్న ఓ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌తో పాటు భద్రాచలం ఏజెన్సీలో ఓ సబ్ ఇన్‌స్పెక్టర్ కూడా సదరు నాయకుడికి భారీగానే ముట్టజెప్పకున్నట్లు ప్రచారం జరుగుతోంది. వీరితో పాటు ఇద్దరు ప్రభుత్వ అధికారులు, పదుల సంఖ్యలో వ్యాపారులు బాధితుల జాబితాలో ఉన్నట్లు సమాచారం. కాగా సదరు నాయకుడికి అసలు ఇసుక ర్యాంపు కేటాయింపే జరగలేదని తేలడంతో ఇప్పుడు బావురుమనడం బాధితుల వంతయింది.

ప్రభాతవార్త, కొత్తగూడెం

2 లో..



# దారిమళ్లుతున్న.. పేదల బియ్యం

-ఆంధ్రాసరిహద్దు ప్రాంతాలే కేంద్రంగా యధాతదంగా కొనుగోళ్ళు

-'రూపు'మారి మార్కెట్‌లో తిరిగి ప్రత్యక్షం

8 వ పేజీలో..



16 లో..

# అట్టహాసంగా సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ప్రారంభం

అందరినీ ఉర్రూతలూగించిన సినీ తారలు

కొత్తగూడెంలో మెరిసిన నేహా శెట్టి, పాయల్ రాజ్‌పుత్...

రిబ్బన్ కట్ చేసిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

కిక్కిరిసిన ప్రధాన రహదారి

తొలిరోజు ఫుల్ అయిన సౌత్ ఇండియా షాపింగ్‌మాల్..

# కాని పెళ్లికి కట్నాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఇసుక ర్యాంపు పేరుతో రూ.7కోట్లకు పైగా వసూళ్లు చేసి చేతులెత్తేసిన ఓ సంఘ నాయకుడి వ్యవహారం ప్రస్తుతం ఏజెన్సీ వ్యాప్తంగా హాట్‌టాఫిక్‌గా మారిపోయింది. ఇదిగో మనకే ర్యాంపు వస్తూందని నమ్మబలకడంతో ఈ వ్యాపారంలో పలువురికి భాగస్వామ్యం అయ్యేందుకు పదుల సంఖ్యలో అధికారులు, వ్యాపారులు పోటీపడ్డారు. ఇక తవ్వకాలే తరువాయి అన్నట్లుగా సదరు నాయకుడు హడాహుడి చేయడంతో కొందరు రూ.కోటికి పైగా పెట్టుబడులు పెట్టగా మరికొందరు లక్షల్లో అప్పగించుకున్నారు. గతంలో ఈ ప్రాంతంలో పనిచేసి ప్రస్తుతం వరంగల్ జిల్లాలో పనిచేస్తున్న ఓ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ భారీ స్థాయిలో ఈ వ్యాపారంలో భాగస్వామి అయినట్లు తెలుస్తోంది. సదరు నాయకుడికి గతంలో ర్యాంపులు నిర్వహించిన అనుభవం ఉండటంతో ఆ సిఐ అడిగినంత డబ్బు ముట్ట జెప్పినట్లు సమాచారం. ఆయనతో పాటుగా ప్రస్తుతం భద్రాచలం ఏజెన్సీలో పనిచేస్తున్న ఓ ఎస్ఐ కూడా లక్షల్లో అప్పగించినట్లు తెలుస్తోంది. వీరితో పాటుగా ప్రస్తుతం వరంగల్‌లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పనిచేస్తున్న ఓ అధికారి ఒకరు కూడా ఇదే స్థాయిలో ముట్టజెప్పుకున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. వీరితో పాటుగా మణుగూరు, భద్రాచలం ప్రాంతాలకు చెందిన పలువురు వ్యాపారులు కూడా భారీ స్థాయిలోనే చేతులు కాల్చుకొని ప్రస్తుతం సదరు నాయకుడి చుట్టూ తిరుగుతున్నట్లు తెలుస్తోంది. అయితే సదరు నాయకుడికి అసలు ఇసుక ర్యాంపు కేటాయింపే జరగలేదని, భవిష్యత్తులో కూడా అవకాశం లేదని ఆలస్యంగా తెలుసుకున్న బాధితులు ఇప్పుడు భావురుమంటున్నారు. ఈ విషయంపై నోరు విప్పే అవకాశం కూడా లేకపోవడంతో సదరు పోలీసులు, అధికారులు తమలో తామే కుమిలిపోతుండగా ఇచ్చిన డబ్బుల కోసం వ్యాపారులు ఈ నాయకుడి చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అయితే మాటలతో కోటలు కట్టగల సదరు సంఘ నాయకుడు ర్యాంపు తనకే వచ్చిందంటూ మరోసారి హడాహుడి చేస్తుండడంతో విషయం తెలియని అమాయకులు ఇంకా పెట్టుబడులు పెడుతూనే ఉన్నారు.అయితే గతంలో రూ.7కోట్లకు పైగా చేతులు కాల్చుకున్న బాధితులు తమ గోడు అక్కడక్కడ వెళ్లి చెప్పుకుంటుండటంతో ఏజెన్సీలో ఏ నోటా విన్నా ప్రస్తుతం ఇదే విషయం చర్చనీయాంశంగా మారింది. కాగా అధికారులు తేలుకుట్టిన దొంగల మాదిరి మౌనం వహించినప్పటికీ వ్యాపారులు నుండి సదరు నాయకుడిపై వత్తిడి పెరుగుతుండటంతో నేడోరేపో ఈ వ్యవహారం కేసుల వరకు వెళ్లే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.



## ఆలోచింపజేసిన శిధిల జీవినాటిక

**ఖమ్మం కల్చరల్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**
నెలనెల వెన్నెల 86 కార్యక్రమంలో భాగంగా భక్తరామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన నటరాజ్ డ్రమెటిక్ కళాకారుల ప్రదర్శించిన శిధిల జీవి నాటిక ప్రేక్షకులను ఆలోచింపజేసింది కళాకారులు తమ పాత్రలకు జీవం పోశారు. నాటికకు ముందుగా సభా కార్యక్రమం నిర్వహించారు. చెరుకూరి వెంకటేశ్వర్లరావు వర్ధంతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సభకు జగన్‌మోహన్‌రావు అధ్యక్షత వహించగా అతిధులు పొన్నం వెంకటేశ్వర్లు, చెరుకూరి వీరయ్య, కీర్తిశేషులు చెరుకూరి వెంకటేశ్వరరావు, కుటుంబ సభ్యులు అన్నబత్తుల సుబ్రహ్మణ్యకుమార్, సదానందం తదితరులు పాల్గొన్నారు. సభా కార్యక్రమానికి ముందుగా రాయల్ డాన్స్ అకాడమీ చిన్నారులు ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

# పిడిఎస్‌యు పోరాటాల చరిత్ర అజరామం

**ప్రొఫెసర్ ఖాసిం**

**పిడిఎస్‌యు 50ఏళ్ల పోరాటాల చరిత్ర అజరామం**

**పూర్వం విద్యార్థుల సమ్మేళనంలో వక్తలు**



**ఖమ్మం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**
ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యు తన 50ఏళ్ల పోరాటాల చరిత్ర అజరామమని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఖాసిం సిపిఐఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. ఆదివారం నాడు ఎస్ఆర్‌బిజిఎన్ఆర్ కళాశాలలో జరిగిన పిడిఎస్‌యు పూర్వం విద్యార్థుల సమ్మేళనం సందర్భంగా వారు మాట్లాడుతూ కుల వివక్ష మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా విప్లవ ధ్రువతార ఇండియన్ చేగువేరా కామ్రేడ్ జార్జిరెడ్డి నేతృత్వంలో పోరాటాల పురిటిగడ్డ ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా ఆవిర్భవించి ఎందరో ప్రగతి కాముకులకు ఊపిరిలూది నియంతృత్వం భూర్జువా, భూస్వామ్య పాలనపై జంగ్ సైరన్ మోగించి ఈ దేశంలో కోట్లాది మంది ప్రగతి కాముల పోరుబాటకు నక్సల్బరీ సాయుధ రైతాంగ ఉద్యమానికి రుధిర తిలకం దిద్దిన మహోన్నత చరిత్ర కలిగిన విద్యార్థి సంఘం పిడిఎస్‌యు అని వారన్నారు. మార్క్సిస్ట్ మహోపాధ్యాయుల దిశా నిర్దేశంలో పీడిత ప్రజల బానిస విముక్తి కోసం శాస్త్రీయ యుద్ధ పంథాను పరిచయం చేసి వేలాది మంది రక్తతర్పణంతో అరుణారుణ ఉషోదయపు బాటలు పరిచి నాడు నేడు పాలకుల వెన్నులో వణుకు పుట్టిస్తున్న ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ప్రాణం పోసుకుని 50 వసంతాలు గడిచిన నేపథ్యంలో దేశంలో విద్యార్థి ఉద్యమాలపై సమీక్ష చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రగతిశీల ఉద్యమాలు లేకనే మత ఉన్మాదులు పెచ్చిర్లుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో భిన్నత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత దేశ ప్రజలపై బుద్ధి జీవులపై ప్రధానంగా ఉందని వారు గుర్తు చేశారు. దేశ సమగ్రతకు భంగం కలిగే విధంగా కొన్ని శక్తులు పరిపాలన కొనసాగిస్తున్నాయని మధ్యతరగతి జీవులు వీటి పట్ల స్పందన లేదని వారన్నారు. అన్నివర్గాలను చైతన్యం చేసే బాధ్యత ఇవాళ విప్లవ విద్యార్థి ఉద్యమాలపై ఉందని వారన్నారు. ఈ క్రమంలో దేశంలో ఉన్న భిన్నత్వాన్ని కాపాడాసిన బాధ్యత పౌర ప్రజా స్వామిక శక్తులపై ఉందని వారు గుర్తు చేశారు. 50 వసంతాల పిడిఎస్ స్వర్ణోత్సవ వేడుకకు సెప్టెంబర్ 30న హైదరాబాదుకు పెద్దఎత్తున తరలిరావాలని వారు పిలుపు నిచ్చారు. కార్యక్రమానికి ముందు పిడిఎస్ జెండా ని పూర్వం విద్యార్థి వడ్డెల్లి కృష్ణమూర్తి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి రాయల రవికుమార్ అధ్యక్షుడు జరిగిన ఈ కార్య క్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కొండా నాగేశ్వరరావు పురుషోత్తం, మనోహర్ రాజు, రమేష్, తిరుమలరావు, ఎం.పుల్లయ్య, రామచంద్రరావుపై నాగేశ్వరరావు, పి.నాగేశ్వ రరావు, విజయ్ నాగిరెడ్డి, రామారావు, నరేందర్, గుర్రప్పయ్య, నరేందర్ ఆవుల అశోక్, శివయ్య, పుల్లయ్య, అర్జున్‌రావు, రామయ్య, వెంకటేశ్వర్లు, నాగవర్ధన్, ప్రదీప్, భరత్, శిరోమణి, యూనిస్, లక్ష్మీకల్పన, వెంకటేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## గుండెపోటుతో అటవీశాఖ అధికారి మృతి

**కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 22 – ప్రభాతవార్త:**



కొత్తగూడెం డివిజన్ చాతకొండ అటవీ డిప్యూటీ రేంజ్ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న చందావత్ సురేష్ ఆదివారం గుండెపోటుతో హఠాన్మరణం పొందారు. మంచికంటినగర్‌లో నివాసం ఉంటున్న ఆయనకు ఒక కొడుకు, కూతురు ఉన్నారు. డీఆర్‌వో సురేష్ మృతితో అటవీశాఖ అధికారులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. కాగా సురేష్ కారేపల్లి మండల వాసిగా కుటుంబ సభ్యులు తెలిపారు.

## మేజర్ కాలువలకు నీరు విడుదల

**నడిగూడెం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామ సమీపాన సాగర్ ఎడమ కాలువకు రెండు చోట్ల గండ్లు పడి నీటి సరఫరా నిలిచిపోయిన సంగతి తెలిసిందే. దీంతో 20 రోజులుగా వరి పైర్లకు నీరందక ఎండిపోతున్నాయి. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం అధికారులు మండలంలోని మేజర్ కాలువలకు నీరు విడుదల చేయడంతో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. 13 బి కొమరబండ మేజర్, 14 ఏ కొత్తగూడెం మేజర్, 14 బి పాలారం మేజర్ కాలువలకు నీరు విడుదల చేయడంతో వరి పైర్ల ఎండకుండా ఉపయోగపడ్డాయి. లేనిపక్షంలో రైతులు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించాల్సి వచ్చేంది. ఈ మేజర్ల కింద వేల ఎకరాల్లో వరి సాగు చేశారు. 15 రోజులుగా నీటి సరఫరా లేక వరి పైర్లు ఎండిపోతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గండ్లు పడిన చోట పనులకు ఇబ్బందులు కలగకుండా మధ్యలో అడ్డుకట్ట వేసి నీటి సరఫరా పునరుద్దరించడంతో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. నడిగూడెం, అనంతగిరి మండలాల్లోని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మూడు మేజర్ కాలల ద్వారా రెండు మండలాలలోని వందలాది ఎకరాలకు నీరు సరఫరా జరుగుతుంది చివరి భూములకు కూడా నీరందేలా చర్యలు తీసుకుంటున్నారు.

# వరద బాధితులకు అండగా ఉండడం అభినందనీయం

**కోదాడ ప్రభాతవార్త:**
ఇటీవల కురిసిన వర్షాలకు తెలంగాణలోని పలు ప్రాంతాలలో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. పలు కుటుంబాలు నిరాశ్రయులుగా మారాయి. ఈ నేపథ్యంలో స్వేరోస్ నష్టపోయిన వరద బాధితులకు తోడుగా ఉండి సహాయం చేయడం అభినందనీయమని డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. మండల పరిధిలోని కూచిపూడి తొగర్రాయి గ్రామాలలోని వరద బాధిత కుటుంబాలకు స్వేరో ఆధ్వర్యంలో అందజేసిన బియ్యం, నిత్య వసరాలను ఆదివారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరదలతో ఎంతో నష్టపోయిన బాధితులకు స్వేరోస్ తమ సొంత ఖర్చులతో అండగా నిలవడం ఎంతో అభినందనీయమని, తల్లిదండ్రులు తమ కన్నవారికి తోబుట్టువులు రక్తం పంచుకున్న వారికి కూడా ఏమి ఇవ్వని ఇలాంటి సమయంలో స్వేరోస్ సమాజంలో బాధపడుతున్న వారిపట్ల దాతృత్వ గుణాన్ని కలిగి సహకరించడం స్వేరోస్ లక్షణాలలో ముఖ్యమని అన్నారు. అనంతరం స్వేరోస్ నెట్వర్క్ చీఫ్ కన్వీనర్ బల్గూరి దుర్గయ్య మాట్లాడుతూ.. రెండు గ్రామాలలో దాదాపు 250 కుటుంబాలకు 10 కేజీల బియ్యం, పప్పు, నూనె, గోధుమ పిండి, పంచదార, ఉప్పు, పసుపు, కారం తదితర 10 సరుకులను, ఇండ్లలో నీరు చేరి తీవ్రంగా నష్టపోయిన వారికి పరుపులను, మొత్తంగా రెండు గ్రామాలలో దాదాపు 7 లక్షలు విలువచేసే వస్తువులను పంపిణీ చేసినట్లు తెలియజేశారు. తొగర్రాయి గ్రామంలో అవ్వ తారాబాయికి భీమ్ హౌస్ కట్టిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సీరియస్ నెట్వర్క్ వైస్ చైర్మన్ బాల ప్రసాద్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చిలకబత్తిని వీరన్న, చెరుకుపల్లి కిరణ్, మచ్చా నరసయ్య, ఎలమర్తి శౌరి, కొండా భీమయ్య గౌడ్, బెజవాడ శ్రావణ, మాతంగి ఏసుబాబు, మైలారం జగన్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## లిఫ్ట్‌కు చేరిన సాగర్ నీరు

**నడిగూడెం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**
మండలంలోని ఎల్ 35కు సాగర్ ఎడమ కాలువ నీరు చేరడంతో లిఫ్ట్ కింద సాగుచేసిన వరి పైర్లకు నీరు అందుతుంది. ఆదివారం లిఫ్ట్‌కు నీరు చేరడంతో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. నడిగూడెం మాజీ సింగిల్ విండో చైర్మన్, ప్రస్తుత డైరెక్టర్ పుట్టా రమేష్ లిఫ్ట్‌కు నీరు చేరడంతో పరిస్థితిని సమీక్షించారు. అధికారులతో మాట్లాడారు. లిఫ్ట్ సమీపంలో అడ్డుకట్ట వేసి ఎల్ 35 ఎత్తిపోతల పథకానికి నీరు చేరేలా చర్యలు తీసుకున్నారు. ఎల్ 35 జిల్లాలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం, ఆయకట్టు కూడా ఎక్కువ సంఖ్యలో ఉంది. మండలంలోని నారాయణపురం, సిరిపురం, వల్లపురం, బృందావనపురం, వేణుగోపాలపురం గ్రామాలకు చెందిన రైతులకు ఎల్ 35 పథకము ఎంతగానో ఉపయోగపడుతుంది. వందల ఎకరాల్లో ఆయా గ్రామాల రైతులు ఈ లిఫ్ట్ కింద వరి సాగు చేశారు. కొందరు రైతులు మెట్ట పంటలు కూడా వేశారు.

# క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి : సిఐ జగదీష్

తొర్రూరు,సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

మానసికోల్లాసానికి క్రీడలో ఎంతగానో ఉపయోగపడ్తాయని, యువత క్రీడల్లో రాణించాలంటే క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని తొర్రూరు సిఐ జగదీష్ అన్నారు. ఆదివారం తొర్రూరు సర్కిల్ పోలీసులు, తొర్రూరు ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా సహోదరులతో కలిసి ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌ను యతిరాజరావు స్టేడియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా క్రికెట్ క్రీడను ప్రారంభించి టిడబ్ల్యూజే (ఉజేయు) జాతీయ కౌన్సిల్ సభ్యులు దూలం శ్రీనివాస్, శాట్ అధ్యక్షులు తీగల కృష్ణారెడ్డితో కలిసి సిఐ మాట్లాడుతూ.... క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడల నిర్వహణకు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కాగ నిర్వహించిన ఈపోటీలో



తొర్రూరు సర్కిల్ పోలీస్ టీం విజయం సాధించింది. క్రీడలో సిక్సులు కొట్టిన క్రీడాకారులకు తొర్రూరు మున్సిపల్ 8 వార్డు కౌన్సిలర్ సర్కూటి గజానంద్ రూ.516ల చొప్పున అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ఉపేందర్, రాజు, రమేష్, బాబు, క్రాంతికిరణ్, సురేష్ ,ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా జర్నలిస్టులు నాగపురి అశోక్ గౌడ్, వెంకటరమణ, కృష్ణప్రసాద్, నారాయణ రాజు, వినోద్‌రెడ్డి, సదాశివుడు, యాదగిరినాయక్, సాంబశివ, రాంబాబు, ఆకుతోట యాకన్న, శ్రీకాంత్, సంతోష్, బాస్కర్, వీరన్న, సురేష్, అమీర్, మహేష్, అంజనేయులు, రాజు, నిమ్మల రవి, మనోహార్, స్వామి, రాజేందర్, శ్రీనివాస్, కార్తీక్, శేఖర్‌లతోపాట ు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయాలి

**-సిపిఎం డిమాండ్**

నర్సంపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



సిపిఎం పార్టీ నర్సంపేట మండల కమిటీ సమావేశం ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ మండల కమిటీ సభ్యులు బుర్రి ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొరబోయిన కుమారస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి హామీ ఇచ్చిన ప్రకారం దాదాపు 42లక్షల మందికి పూర్తిస్థాయిలో అప్పు మాఫీ కావాల్సి ఉండగా ఈ రోజు వరకు సగం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అమలు కావడం జరిగిందని, 2లక్షలకు పైగా బ్యాంకుల్లో అప్పు ఉన్న రైతులకు ఈ రోజు వరకు అప్పు మాఫీ కాలేదు అని పైన పేర్కొన్న రైతులకు ఎలాంటి షరతులు లేకుండా 2లక్షల రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత 15రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా సమ్మయ్య మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో రైతాంగానికి ఇవ్వాల్సిన రైతు భరోసాను ఈ రోజు వరకు ఇవ్వలేదని ఎన్నికల ముందు రైతు భరోసాను ఎకరాకు 15వేల రూపాయలు ఇచ్చి ఆదుకుంటామని చెప్పినప్పటికీ ఈ రోజు వరకు అమలు కావడం లేదన్నారు. ఇప్పటికైనా పూర్తిస్థాయిలో 2లక్షల రుణమాఫీ రైతు భరోసా అమలు చేయాలని లేనిచో రైతుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కత్తి పెద్ద కట్టయ్య, బి.మలహాళ్ రావు, కట్కూరి శ్రీనివాస రెడ్డి, పెండ్యాల సారయ్య, భసిక మొగిలి, ఎస్కె అన్వర్, రుద్రరపు లక్ష్మీ పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి

నర్సంపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



వికసిత భారత్ లక్ష్యంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో భారత దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలబెట్టడంలో మనం కూడా భాగస్వామ్యం కావడం కోసం అతిపెద్ద కార్యకర్తల సమూహం గల భారతీయ జనతా పార్టీలో చేరాలని మాజీ పట్టణ అధ్యక్షులు జిల్లా ప్రచార కార్యదర్శి బాల్నే జగన్ పిలుపునిచ్చారు. బూత్ 152 అధ్యక్షులు రమేష్ పాండ్య ఆధ్వర్యంలో ఇంటింటికి బిజెపి సభ్యత్వ నమోదు 2024 కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ భారత దేశ అభివృద్ధే ధ్యేయంగా దేశంలో వివిధ సామాజిక వర్గాల అభ్యున్నతికి ఎన్నో పథకాలను అందిస్తూ ప్రపంచంలోనే భారత దేశాన్ని అగ్రస్థానంలో నిలుపేందుకై భారత ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన భారతీయ జనతా పార్టీలో చేరాలని పిలుపునిచ్చారు. ఎందుకంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాల అభ్యున్నతి ఒక్క భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని, ఇతర పార్టీలు వాళ్ల పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్నో అబద్ధపు ప్రచారాలు చేసిన దేశ వ్యాప్తంగా ప్రజలు బిజెపి పార్టీకే పట్టం కట్టారని గత ప్రభుత్వాల పాలనలో అభివృద్ధిలో ఎక్కడో ఉన్న మన దేశాన్ని ప్రపంచం మొత్తం అభివృద్ధి పథంలో ముందుకెళ్తున్న మనవైపు చూసేలా చేసిన ఘనత నరేంద్రమోదీ దన్నారు. ఈ ఘనతతో మనం కూడా భాగస్వామ్యం కావడం కోసం 8800002024 మిస్డ్ కాల్ ఇచ్చి భారతీయ జనతా పార్టీలో చేరాలని కోరుతూ పలువురి దగ్గరకు వెళ్లి స్వయంగా వారితో సభ్యత్వం చేయించారు.

# నీటి కోసం మహిళల తిప్పలు

## ఖాళీ బిందెలతో మహిళల నిరసన

చిన్నగూడూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

చుక్క నీటి కోసం మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న మండలంలోని పగిడిపల్లి గ్రామంలో నెలకొంది. ఆదివారం మహిళలు కాళీ బిందెలతో నిరసన తెలిపారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం పగిడిపల్లి గ్రామంలో గత 22రోజులుగా నీటి సరఫరా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షానికి విద్యుత్ స్థంభాలు, మిషన్ భగీరథ పైపులు ధ్వంసం కావడంతో మరామత్తు పనులు



చేయకపోవడంతో త్రాగునీరు రావడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కలుషిత నీరు త్రాగడం వలన రోగాల బారిన పడాల్సి వస్తుందన్నారు. ప్రత్యేక అధికారి కనీస స్పందన కరువైందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ అధికారులు సైతం తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించిన నీటి సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు. ఆదేవిధంగా మండలకేంద్రం చిన్నగూడూరులో స్థానిక ముత్యాలమ్మ బజార్ నుండి 1వ వార్డు వరకు నీటి సరఫరా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నిరసనలో మహిళలు బుచ్చమ్మ, వీరమ్మ, పూలమ్మ, సింధూజ, లక్ష్మీ, సైదమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## నాచేపల్లి పిఏసిఎస్ సిఇవో కోటయ్య మృతి

నేలకొండపల్లి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:



నాచేపల్లి పిఏసిఎస్ సిఇవో సత్యాల కోటయ్య (56) అనారోగ్యంతో శనివారం రాత్రి చెరువుమాధారం గ్రామం నందు మృతి చెందారు. మృతుడు సత్యాల కోటయ్యకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ మృతి సమాచారం తెల్సి న వెంటనే ఆదివారం నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, నాచేపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు తన్నీరు సత్యనారాయణ, నేలకొండపల్లి డిసిసిబి బ్రాంచ్ మేనేజర్ ఇందు, వివిధ గ్రామాల పిఏసిఎస్ అధ్యక్షులు, సిఇవోలు, సొసైటీల సిబ్బంది, పలువురు రాజకీయ పార్టీల నాయకులు మృతుడు కోటయ్య భౌతికకాయంను సందర్శించి పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడు కోటయ్య కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు.

## అనుమానాస్పద స్థితిలో ఓరిస్సా కార్మీకుడు మృతి



ఇనుగుర్తి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

మండలంలోని చిన్ననాగారం శివారు మీఠ్యాతండాకు పరిధిలోని రత్నశిల క్వారీలో ఒరిస్సాకు చెందిన కార్మీకుడు మోహిత్ (26) ఆనుమానస్పదస్థితిలో క్వారీ నీటి గుంటలో పడి మృతి చెందిన పంఘటన ఆదివారం చోటుచేసుకోగా, మృతికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నర్సింహులపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

10వ తరగతి 2002..2003 బ్యాచ్‌కు చెందిన స్నేహితులు తమతో కలిసి చదువుకున్న తోటి స్నేహితుని కుటుంబానికి రూ.20వేలు ఆర్థిక సహాయం అందచేసి మానవత్వం చాటుకున్నారు. మండలంలోని జయపురం గ్రామానికి చెందిన దారం ఉప్పలయ్య (36) ఇటీవల గుండె పోటుతో మృతి చెందిన విషయం తెలుసుకున్న బాల్య స్నేహితులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపడంతోపాటు ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో బాల్య స్నేహితులు బండి రమేష్, బీసవెల్లి రమేష్, కోడి సంపత్, ధర్మారపు బాబు, భూక్య రవి, జి రవి, బోరు రాజ్, లింగన్న, డప్పుకాటి అశోక్, గాజుల సతీష్, ఎం కొండయ్య, రామాచారి. శేషు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తపాల శాఖ పథకాలపై అవగాహన

నల్లబెల్లి, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంత ప్రజలు తపాలా శాఖ సేవలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పరకాల ఉపవిభాగం సహాయక పర్యవేక్షకుడు(ఎఎస్‌పి) అనంత రామ్‌నాయక్ అన్నారు. మండలంలోని రంగాపురం గ్రామంలో నల్లబెల్లి తపాలా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు లోమాట్లాడారు. తపాలా శాఖ పేద, మధ్య తరగతి ప్రజలకు ఉపయోగపడే పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. బ్యాంకుల కంటే తపాలా శాఖ అధిక సేవలను అందిస్తోందని వివరించారు.




## రోడ్డు ప్రమాదంలో పర్ణశాల అర్చక స్వామికి గాయాలు

**-ద్విచక్ర వాహనాంపై విధులకు వెళ్తుండగా చోటు చేసుకున్న ప్రమాదం**

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవాలయంలో ముఖ్య అర్చకుడిగా పనిచేస్తున్న ఎస్.మధన్ మోహన చార్యులు ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదం తీవ్ర గాయాలపలాయ్యారు. ఆదివారం భద్రాచలం నుండి ద్విచక్ర వాహనంపై అర్చకులు మధన్‌మోహన చార్యులు పర్ణశాల వెళ్తుండగా మార్గం మధ్యలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఆయన క్రిందకు పడిపోగా తలకు, కాళకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికులు 108కి సమాచారం అందించారు. 108 వాహనం ద్వారా భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అర్చకుని ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు తెలిసింది. గత నెల రోజులుగా భద్రాచలం క్రితం అధికారులు మధనమోహన చార్యులను పర్ణశాల దేవాలయానికి డిప్యూటేషన్‌పై నియమించారు. రోజువారీగా దేవాలయంలో విధులు నిర్వర్తించేందుకు వెళ్తున్న అర్చకుడు మధన్‌మోహన చార్యులకు రోడ్డు ప్రమాదంలో గాయాలయ్యాయి.

## ఆదివారం అన్నదానం

చర్ల ప్రభాతవార్త:

మీకోసం మేమున్నాటం టీం నిర్వహిస్తున్న వారాంతపు ప్రతీ ఆదివారం అన్నదానం కార్యక్రమంలో భాగంగా కోడూరి రామకృష్ణ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు పంపిన వితరణతో ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు చర్ల గాంధీ బొమ్మ సెంటర్ వద్ద సుమారు 200 మందికి ఉచితంగా భోజనాలు పెట్టారు. పేదవారికి ఈ విధంగా అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని, వారి ఆకలి తీర్చడమనే సాంప్రదాయం ఎంతో ఔన్నత్యంతో కూడుకున్నదని చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడూరి విజయ్ కుమార్, నల్లూరి రాంప్రసాద్, ముమ్మనేని అరవింద్, కొంగూరు నర్సింహారావు, కొమరవరపు రవి, మర్ల ప్రసాద్, దొడ్డి సూరిబాబు, దొడ్డి రమణారావు, తన్నీరు సాయి, పరిశుద్ధం, భద్రం తదితరులు పాల్గొన్నారు.

## మీకోసం మేమున్నాం ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ

చర్ల ప్రభాతవార్త:



వాల్ ఆఫ్ కైండ్ నెస్ ప్రోగ్రాంలో భాగంగా పలువురు దాతల నుంచి సేకరించిన దుస్తులను ఆదివారం మధ్యాహ్నం 12:30కు చర్ల గాంధీబొమ్మ సెంటర్ వద్ద, సంతకు వచ్చిన పేదలకు పంపిణీ చేయడం జరిగింది. మీకోసం మేమున్నాం సంస్థ చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ.. మన ఇంట్లో నిరుపయోగంగా పడి ఉన్న దుస్తులు, వస్తువులు మొదలైన వాటిని మేమున్నాం కార్యాలయం వద్దకు చేర్చాలని, అలా సేకరించిన వాటిని ఆదివారం పేద ప్రజలకు పంపిణీ చేయడం జరిగిందని, ఎక్కువగా చీరలు పంచే అవసరం ఉందని, కావున మహిళలు పెద్ద ఎత్తున తమ ఇళ్లలో వాడని చీరలను తమ వద్దకు పంపాలని కోరారు.

## నిరశ్రయులకు ముసలి సతీష్ ఆర్థిక సహాయం

చర్ల ప్రభాతవార్త:



చర్ల మండలం లింగాపురం గ్రామంలో గత మూడు రోజుల క్రితం గురువారం రాత్రి 11 గంటల సమయంలో కరెంట్ షాక్ సర్క్యూట్ జరిగి కాకర్ల ముత్యాలరావు గడ్డిగుడిసె సామాన్లు కాలిపోయి నిరశ్రయులుగా ఉన్న కుటుంబానికి సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ చర్ల, దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ బియ్యం, గిన్నెలు, దుప్పట్లు, బట్టలు, నిత్యవసర సరుకులు ఇచ్చి కొంత ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో పాముల అమరావతి, బందార్ రామకృష్ణ, తడికల నరేష్, మైపా చిరంజీవి, రాజేష్, సంతోష్, రామ్‌కుమార్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యువతిపై యువకుడు దాడి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

యువతిపై ఒక యువకుడు దాడి చేసిన సంఘటన ఆదివారం వెలుగు చూసింది. ఈ మేరకు పట్టణ ఎస్సై పీ.వీ.ఎన్.రావు తెలిపిన వివరాల ప్రకారం వినాయకుడి నిమజ్జనంలో మనోజ్ అనే యువకుడు తన చెల్లెలిని సాహితి అనే అమ్మాయితో తిరగవద్దని హెచ్చరించినా వినయకుండా తన చెల్లి సాహితి అనే అమ్మాయితో తిరిగినందున మనోజ్ అనే యువకుడు సాహితి తలపై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిందని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు.

## డాక్టర్ ఈటె ఉదయ్ ఆసుపత్రి మూడవ వార్షికోత్సవం ఆల్ పెన్షనర్స్ అభినందనలు

భద్రాచలం టౌన్,ప్రభాతవార్త:



డాక్టర్ ఈటె ఉదయ్ ఆసుపత్రి మూడవ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం డాక్టర్ ఉదయ్ ఆసుపత్రికి ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముందుగా డాక్టర్ ఉదయ్‌కి వారి సతీమణికి, వారి తండ్రి అయిన రాజేశ్వరరావుకి, ఆసుపత్రి సిబ్బందికి ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కమిటీ శుభాకాంక్షలు తెలియజేస్తూ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి డి.కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు సుబ్బయ్య, రాజబాబు, శివప్రసాద్, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎంవీఎస్ నారాయణ, ఏటకాని సత్యనారాయణ, రాజు, ఐలయ్య, రాంబాబు, రామ్ బ్రహ్మచారి, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల కనుసన్నల్లోనే ఖనిజ సంపద రవాణా

**-ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య**

చిట్యాల, సెప్టెంబర్ 22,ప్రభాతవార్త

అధికారుల కనుసన్నల్లోనే మండలంలోని నవాబుపేట గ్రామ శివారు వెలిశాల గుట్టల నుండి అక్రమంగా ఖనిజ సంపద దోపిడికి గురవుతుందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య ఆరోపించారు. ఈ మేరకు వెలిశాల గుట్టల వద్ద నిలువచేసిన లాట్రిక్ రాశులను ఆయన నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ నవాబుపేట గ్రామ శివారు వెలిశాల గుట్టల నుండి ఖనిజం సంపదను ఇతర రాష్ట్రాలకు, జిల్లాలకు అక్రమంగా తరలిస్తున్నారని మండిపడ్డారు. నిత్యం కొనసాగుతున్న అక్రమ రవాణను అరికట్టాల్సిన రెవిన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ఇప్పటికైనా సంబందిత జిల్లా అధికారులు స్పందించి అక్రమంగా తరలిస్తున్న ఖనిజ సంపద వ్యాపారాన్ని అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ రేణిగుంట్ల మహేష్, నియోజకవర్గ ఇన్చార్జి శీలపాక హరీష్ తదితరులు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

భద్రాచలం కల్చరల్,ప్రభాతవార్త:



భద్రాచలం పట్టణంలోని చర్ల రోడ్డులో ఉన్నటువంటి అక్షయ ఫంక్షన్ హాల్ నందు ఆదివారం కొర్రాజుల గుట్ట స్కూల్‌లో(నన్నపనేని మోహన్ స్కూల్) 10వ తరగతి 1990-91 సంవత్సరంలో చదువుకున్నటువంటి విద్యార్థులు 33 ఏళ్ల తర్వాత కలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి తోటి విద్యార్థులు హైదరాబాద్, విజయవాడు, గుంటూరు, ఏలూరు, భీమవరం, ఖమ్మం సుమారు వందమంది ఈ కార్యక్రమానికి హాజరైయ్యారు. 33 సంవత్సరముల తర్వాత కలవడం ఆనందంగా ఉందని విద్యార్థులు వారి యొక్క సంతోషాన్ని ఆనంద పరవశమై వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో చీకట్ల శరత్ బాబు, సిద్ధాంతపు వాసు, ఎర్రంశెట్టి పరశురాం, పంద సత్యానంద్, దేగల కిరణ్ కుమార్, కామెర్ల రవి, కటారి కృష్ణారావు, బర్ల ప్రభాకర్, కుంచాల సదానందం, కిలిమి రామ్మోహన్ రెడ్డి, శ్రీపాద పావని, గోవ్వాల కనకదుర్గ, సత్య అనంతలక్ష్మి, నీలిమ, రాజ్యలక్ష్మి, సూర్య ప్రభ, స్వర్ణ లత, లలిత, కనకశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## వృధాగా పోతున్న కెనాల్ కాలువ నీటిపై స్పందించిన పోలీసులు

రఘునాథపల్లి, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :

మండలంలోని మంగలిబండ తండా సమీపంలో అశ్వరావుపల్లి రిజర్వాయర్ కనాల్ కాలువ తెగి నీరు వృధాగా పంటపొలాల్లోకి వెళ్లి రైతులకు పంటనష్టం జరుగుతన్న విషయాన్ని పలు వార్తాపత్రికల్లో ప్రచురితమైన విషయం విధితమే. కాగా దీనిపై రఘునాథపల్లి ఎస్ఐ డి.నరేష్ స్పందించి ఆదివారం ఇరిగేసన్ డీఈతో ఫోన్‌లో మాట్లాడుతూ అశ్వరావుపల్లి రిజర్వాయర్‌నుంచి చీటకోడూరు కు వెళ్లే కెనాలు కాలువ నీరు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కాలువ తెగిపోవడంతో నీరు వృధాగా పంటపొలాల్లోకి వెళ్లుతుండడంతోరైతులకు నష్టం కలుగుతుందని వెంటనే కాలువ మరమ్మతులు చేపట్టి వృధాగా పోతున్న నీటిని తిరిగి కాలువ ద్వారా వెళ్లేలా చర్యలు చేపట్టాలని కోరగా సోమవారం కెనాల్ కాలువ మరమ్మతు పనులు చేపట్టి పనులు పూర్తిచేస్తామని ఇరిగేషన్ డీఈ ఎస్ఐతో చెప్పడం జరిగిందన్నారు.

## పోక్సో కేసు నమోదు

బచ్చన్నపేట, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :

మైనర్ బాలికపై నమ్మబలికి మోసం చేసినందుకు సదరు వ్యక్తిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని ఓ గ్రామానికి చెందిన వివాహితుడు అదే గ్రామానికి చెందిన మైనర్ బాలికను నమ్మించి పలు మార్లు అత్యాచారినికి పాల్పడినట్లు బాధితురాలు తల్లిదండ్రులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సంబంధిత నిందితుడిని అదుపులోకి తీసుకుని అతడిపై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## నేడు కేయూలో సింపోజియం

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్శిటీ అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో డికేడల్ డెవలప్‌మెంట్ ఆఫ్ తెలంగాణ స్టేట్ ఇష్యూస్ అండ్ చాలెంజస్ అనే అంశంపై సెనెట్ హాల్‌లో ఈనెల 23న (సోమవారం) ఉదయం 10.30గంటలకు సింపోజియం నిర్వహిస్తామని సింపోజియం అధ్యక్షులు పాలకమండలి సభ్యులు యూనివర్శిటీ క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ అర్థశాస్త్ర విభాగాధిపతి ఆచార్య సురేష్‌లాల్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య హరగోపాల్ ప్రత్యేక అతిథిగా ఎమ్మెల్సీ ఆచార్య కోదండరాం, కీలకోపన్యాసకులుగా ఆచార్య నరసింహారెడ్డి, మరొక అతిథి కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి పాల్గొంటారని వారు తెలిపారు.

## కేంద్రమంత్రి జార్జి కొరియన్‌ను కలిసిన వెంకటేష్

చిట్యాల, సెప్టెంబర్ 22,ప్రభాతవార్త

బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా ఇంచర్ల గ్రామానికి వచ్చిన కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, డైరీ, మైనార్టీ సహాయక మంత్రి జార్జ్ కొరియన్‌ను బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చిట్యాల మండలంలో ముమ్మరంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టి మండలాన్ని ముందు వరుసలో ఉంచాలని కేంద్రమంత్రి కోరినట్లు ఆయన చెప్పారు. ఆయన వెంట మండల నాయకులు ఉన్నారు.

# ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

- సంక్షేమ బోర్డు కోసం కేంద్రంపై రవాణారంగ కార్మికులు పోరాడాలి
- రవాణా రంగ కారల్మికులపై భారాలు మోపుతున్న మోడీ సర్కార్‌పై ఉద్యమించాలి
- హక్కులు సాధించేది ఎర్రజెండానే
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని
- ఎరుపెక్కిన కొత్తగూడెం పట్టణం









*కొత్తగూడెం, సెప్టెంబర్ 22 - ప్రభాతవార్త:*
ఆర్టీసీ సంస్థకు ధీటుగా మారుమూల పల్లెలకు సైతం ప్రజలకు ప్రయాణ సేవలందిస్తున్న ఆటో, క్యాబ్ కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని, ఆ బాధ్యతను విస్మరించి పన్నులు, ఫైన్లు పేరుతో కార్మికులను దోచుకునే పనిలో పాలకులు ఉన్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఏఐటీయూసీ అనుబంధ ఆటో, క్యాబ్ అండ్ ప్రైవేట్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర తృతీయ మహాసభలు కొత్తగూడెం పట్టణంలోని కొత్తగూడెం క్లబ్‌లో ఆదివారం ప్రారంభమయ్యాయి. మహాసభలు ప్రారంభం సందర్భంగా లక్ష్మీదేవిపల్లి మండలం వ్యవసాయ మార్కెట్ యార్డు నుంచి కొతనతగూడెం క్లబ్ వరకు కార్మికులు తమ ఆటోలు, ప్రైవేట్ వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్మికులు ప్రదర్శించిన ఎర్రజెండాలతో కొత్తగూడెం పట్టణం ఎరుపెక్కింది. క్లబ్ ఆవరణలో ఏఐటీయూసీ జాతీయ నాయకులు వీఎస్ బోస్ జెండాను ఎగురవేసి మహాసభలను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ... కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రవాణా రంగ కార్మికులను దోచుకోవడమే పనిగా పెట్టుకుందని, రోడ్డు, సేఫ్టీ చ,ట్టాలు, అపరాధ రుసుములు, పన్నుల పేరుతో కార్మికుల జేబులు కొల్లగొడుతూ ఖజానా నింపుకుంటోందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్ ధరలను విపరీతంగా పెంచి కార్మికులపై భారం మోపుతున్నారని, అన్ని వసతులపై జీఎస్టీ విధిస్తున్న కేంద్రం పెట్రోల్, డీజిల్‌పై ఎందుకు జీఎస్టీ విధించడం లేదని ప్రశ్నించారు. ఈ విధానం ఇంధన కంపెనీలకు మేలు చేసేందుకేనని అన్నారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డు తరహాలో దేశ వ్యాప్తంగా లక్షలాదిగా ఉన్న రవాణారంగ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఉద్యమిస్తున్నా కేంద్రం పెడచెవిన పెడుతోందని విమర్శించారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై తిరగబడితేనే న్యాయం జరుగుతుందని అన్నారు. కంచర్ల జమలయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, వీఎస్ బోస్, బాలరాజు, వెంకటేష్, నరాటి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## లోతువాగు జనావాసాల్లో పదడుగుల కొండచిలువ

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 22 - ప్రభాతవార్త:*



అర్ధరాత్రి సమయంలో జనావాసాల్లోకి వచ్చిన కొండచిలువను చూసిన ప్రజలు భయాందోళన చెందారు. వెంటనే ప్రాణధార స్నేక్ రెస్క్యూటీమ్‌కు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి ఆ కొండచిలువను పట్టుకొని అడవిలోకి వదిలేయడంతో ఊపిరి పీల్చుకున్నారు. స్థానిక లోతువాగు జనావాసాల్లో శనివారం అర్ధరాత్రి పది అడుగుల కొండచిలువ వచ్చింది. దీంతో వెంటనే సంతోష్‌కు సమాచారం ఇవ్వడం వెంటనే తాను స్పందించి ప్రజలకు ధైర్యం చెప్పి తన వద్ద శిక్షణ పొందుతున్న సభ్యుడు సంగయ్యను పంపించారు. అతను వచ్చి చాకచక్యంగా కొండచిలువను పట్టుకొని అటవీ ప్రాంతంలో వదిలేశారు.

## గొత్తికోయలకు నిత్యావసరాలు అందజేత



*లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 22 - ప్రభాతవార్త:*
ఎస్అండ్‌పీ గ్లోబ్ సాఫ్ట్‌వేర్ కంపెనీ రాకేష్ టీం ఆధ్వర్యంలో జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షురాలు, శ్రీనగర్ కాలనీ మాజీ సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ కొండలరావు ఎన్‌జీవోతో కలిసి ఆదివారం మారుమూల గిరిజన గొత్తికోయ ప్రజలకు నిత్యావసరాలు అందజేశారు. మానవ సేవే మాధవ సేవ అని ఎక్కడో మారుమూల ఉన్న గ్రామాలకు రోడ్లు కూడా సరిగా లేని అటవీ ప్రాంతానికి రావాలంటే ఎంతో ధైర్యం చేసుకొని రావాలని, చాలా మంది సిటీకి దగ్గరలో ఉండే గ్రామాల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తారని, కానీ ఎలాంటి ఆదరణకు నోచుకోని ఇలాంటి గొత్తికోయలకు సాయం చేయాలని యువకులు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. తన కుమారుడు కొల్లు సంపత్‌కుమార్‌తో పాటు అతని స్నేహితులు రాకేష్, నాగేందర్, సతీష్, రోబిన్ సింగ్, హరికృష్ణలు సాయం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా దమ్మపేట మండలం పూసుకుంట, చాతవాగు, కటుకూరు మూడు గ్రామాలకు చెందిన 240 కుటుంబాలకు అన్ని రకాల నిత్యావసరాలు అందించారు. అదే విధంగా సోలార్ లైట్లు, దోమతెరలను పంపిణీ చేశారు.

## నేడు ప్రజావాణి రద్దు

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 22 - ప్రభాతవార్త:*
రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం జిల్లాలో పర్యటించనున్నారు. ఆయన పర్యటన సందర్భంగా అధికారులందరూ మంత్రి పర్యటనలో ఉంటారని అందుకే సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. కాబట్టి అధికారులు ఎవరూ అందుబాటులో ఉండరని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి కలెక్టరేట్‌కు రావొద్దని పేర్కొన్నారు.

## ఎస్ఐ రాజశేఖర్‌కు అభినందనలు తెలిపిన పాలకుర్తి

*ములకలపల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:*
ములకలపల్లి మండల ఎస్ఐ కిన్నెర రాజశేఖర్‌కు ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పాలకుర్తి రవి తన అభినందనలు తెలిపారు. మండలంలోని సీతారాంపురం పంచాయతీలో జరిగిన చిన్న పిల్లలతో వెళ్తున్న ఆటోను కారు ఢీ కొన్న ప్రమాదంలో గాయపడిన వారికి తనవంతుగా ఎస్ఐ రాజశేఖర్ రూ.5వేలు ఒక్కో కుటుంబానికి సహాయం చేయడం అభినందనీయ మని అన్నారు. అదే విధంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నందుకు గాను ఎస్ఐకు పాలకుర్తి రవి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## క్రీడలతో ఆరోగ్యవంతమైన యువతరం: కలెక్టర్ జితేశ్ వి పాటిల్



*కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్22 - ప్రభాతవార్త:*
క్రీడలతో ఆరోగ్యవంతమైన యువతరం రూపుదిద్దుకుంటుందని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. ఆదివారం పాల్వంచ శ్రీనివాస కాలనీలోని మినీ క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న క్రీడాపోటీలను కలెక్టర్ తిలకించి క్రీడాకారులను ప్రోత్సాహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు నేటితరం విద్యార్థులు సెల్‌ఫోన్లు, యూట్యూబ్‌లలో నిమగ్నమై భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చుకుంటున్నారని, చదువుతో పాటు క్రీడలకూ ప్రాధాన్యతను ఇస్తే దేహదారుఢ్యం, మనోవికాసం లభిస్తుందన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చిన్నారులు, యువతను క్రీడామైదానాల వైపునకు తీసుకువెళ్లాలన్నారు. ఆటలు మనోవికారాలను తొలగించి వికాసాన్ని అందిస్తాయన్నారు. జిల్లా క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్ఓ పరంధామరెడ్డి, డీసీఎంఎస్ కొత్వాల శ్రీనివాసరావు, డాక్టర్ యుగంధర్, అన్నం వెంకటేశ్వర్లు, విజయబాబు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు

*పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 22 - ప్రభాతవార్త:*





మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి ఆలయంలో ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఉదయం నుంచే పరిసర గ్రామాల నుంచి కాక జిల్లా నలుమూలల నుంచి ఇతర జిల్లాల నుంచి భక్తులు తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈవో రజినికుమారి,సిబ్బంది పర్యవేక్షించారు.

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ర్యాలీ



*చండ్రుగొండ, సెప్టెంబర్ 22 - ప్రభాతవార్త:*
ఏఐటీయూసీ రాష్ట్రస్థాయి మహాసభలు సందర్భంగా చండ్రుగొండ ఆటో యూనియన్ డ్రైవర్స్ ఓనర్స్ భారీగా ఆటో ర్యాలీతో కొత్తగూడెం వరకు వెళ్లారు. చండ్రుగొండ నుంచి కొత్తగూడెం అడ్డా వీఎం బంజర్ అడ్డా, జూలూరుపాడు అడ్డా వరకు డ్రైవర్లు, ఓనర్లు రావడం జరిగింది. ఈ మీటింగ్‌కు కొత్తగూడెం అడ్డా నుంచి మహ్మద్ షారీజ్ ఏఐటీయూసీ మీటింగ్‌కి బాధ్యత వహిస్తూ కొత్తగూడెం అడ్డా నుంచి యాకూబ్, లక్ష్మీనారాయణ, చోటు, నాగరాజు, కృష్ణ, జలీల్, జూలూరుపాడు అడ్డా నుంచి అన్వర్, వెంకటేశ్వర్లు, ఆసిఫ్, రాంబాబు, వీఎంబంజర్ అడానడ నుంచి చిన్న వెంకటేశ్వర్లు, సాంబ, మౌలాలి, నాగుల్ మీరా, ఎండీ రియాజ్ పాషా పాల్గొన్నారు.

## వినాయక మంటపంలో అన్నదానం

*రుద్రంపూర్, సెప్టెంబర్ 22 - ప్రభాతవార్త:*



మండలంలోని రుద్రంపూర్ గోపి ఏరియా శ్రీ సిద్ది విఘ్నేశ్వర స్వామి వారి అన్నదాన కార్యక్రమాన్ని గుమ్మడి శ్రీనివాస్ ఆహ్వానాన్ని మన్నించి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు వడ్డించారు. ఈకార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, స్వామివారి ఆశీస్సులు మనందరిపై ఎల్లప్పుడు ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోపి ఏరియా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్ఐ కిన్నెర రాజశేఖర్ ఔదార్యం

## ప్రమాద బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం



ములకలపల్లి, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త):
విధి నిర్వహణలో జిల్లా అధికారుల నుండి రివార్డు పొందిన స్థానిక ఎస్ఐ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థుల పట్ల తన ఔదార్యం చూపారు. ఆదివారం ప్రమాద బాధిత కుటుంబాలకు స్థానిక ఎస్ఐ కిన్నెర రాజశేఖర్ పరామర్శించి ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున ఆర్థిక సహాయం చేసి వారికి ధైర్యం చెప్పారు. విధి నిర్వహణలో అందరి ప్రశంసలు పొందుతున్న స్థానిక ఎస్ఐ కిన్నెర రాజశేఖర్‌కు జిల్లా కేంద్రంలో జరిగిన మీటింగ్‌లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ చేతుల మీదుగా క్యాష్ రివార్డుతో పాటు ప్రశంస పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజశేఖర్‌కు క్యాష్ రివార్డు రూ.10వేలు కాగా తన సొంత నగదు రూ.20వేలు కలుపుకొని ఇటీవల రోడ్డు ప్రమాదంలో వికె రామవరంకు చెందిన రచ్చ ఉపేందర్ కుమారుడు ఈశ్వర్ మృతి చెందగా వారి నివాసానికి వెళ్ళిన రూ.5వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు. అదే విధంగా మాజీ సర్పంచ్ కుంజా భాస్కర్ కుమారుడు మోక్షిత్‌రాజ్ గాయపడగా వారి నివాసానికి వెళ్ళిన ఎస్ఐ రూ.5వేలు ఆ కుటుంబానికి అందించారు. అదే విధంగా మిగిలిన ముగ్గురు విద్యార్థులు ఖమ్మం ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా ఆ ముగ్గురితో పాటు ప్రమాదంలో గాయపడిన ఆటో డ్రైవర్‌కి కూడా రూ.5వేల చొప్పున నలుగురికి ఎస్ఐ ఫోన్‌పే చేసి నగదు పంపించారు.

## వార్త కథనంతో కదిలిన

# ప్రభుత్వ యంత్రాంగం

### -గ్రామపంచాయతీ స్థలానికి హద్దులు ఏర్పాటు

నల్లబెల్లి, సెప్టెంబర్ 22, (ప్రభాతవార్త
భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని పేర్కొంటూ మండలంలోని లెంకాలపల్లి గ్రామానికి చెందిన గ్రామస్తులు ప్రభాతవార్తకు వివరాలు తెలియజేయడంతో ఆదివారం భూకబ్జాదారులపై అధికారులు చర్యలు తీసుకోవాలని వార్త పత్రికలో ప్రచురితమైంది. దీంతో సంబంధిత ప్రభుత్వ యంత్రాంగం వార్త కథనానికి స్పందించి వెంటనే లెంకాలపల్లి గ్రామానికి చేరుకొని జేసీబీ సహాయంతో మొక్కలను తొలగించి గ్రామస్తుల సహకారంతో స్థానిక పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ గ్రామపంచాయతీ భూమికి సిబ్బంది హద్దులు ఏర్పాటు చేశారు. వార్త కథనంతో స్పందించిన డివిజనల్ పంచాయతీ అధికారి రాజీవ్‌కుమార్‌తో పాటు స్థానిక ఎంపిడివో నర్సింహామూర్తి, ఎంపివో రవిలు లెంకాలపల్లికి చెందిన పంచాయతీ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేయడంతో వెంటనే గ్రామస్తుల సహకారంతో గ్రామపంచాయతీకి హద్దులు ఏర్పాటు చేసినట్లు గ్రామస్తులు, మాజీ ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. వార్త కథనానికి సమస్య పరిష్కారం కావడాన్ని గమనించిన గ్రామస్తులు ప్రభాతవార్తను అభినందించారు.

# నర్సంపేట డివిజన్ వెలమ సంఘం అధ్యక్షుడిగా వెంకటేశ్వర్‌రావు

నర్సంపేట, సెప్టెంబర్ 22, (ప్రభాతవార్త
నర్సంపేట డివిజన్ వెలమ పురుష పరపతి సంఘం అధ్యక్షుడిగా నల్లబెల్లి మండలంలోని మేడపల్లి గ్రామానికి చెందిన బచ్చు వెంకటేశ్వర్‌రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం గౌరవ అధ్యక్షుడు నడిపల్లి రాజేశ్వర్‌రావు పేర్కొన్నారు. ఆదివారం ఆ సంఘం మూడవ వార్షికోత్సవం సందర్భంగా గత సంవత్సర ప్రగతి నివేదికను వివరించి చర్చించడం జరిగిందని అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. అధ్యక్షులుగా బచ్చు వెంకటేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శిగా తక్కళ్లపల్లి సంపత్‌రావు, ఉపాధ్యక్షులుగా అర్సనపల్లి విద్యాసాగర్‌రావు, కోశాధికారిగా తక్కళ్లపల్లి ప్రవీణ్‌రావులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సుమారు వంద మంది పాల్గొన్నట్లు రాజేశ్వర్‌రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బచ్చు వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ వెలమ పురుష పరపతి సంఘ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేయడంతో పాటు ప్రతి సభ్యునికి అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు.

## సభ్యత్వ నమోదులో పాల్గొన్న తాండ్ర వినోద్‌రావు



పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 22 - (ప్రభాతవార్త:
ప్రధాని నరేంద్రమోడీ, జేపీ నడ్డా పిలుపు మేరకు కొత్తగూడెం నియోజకవర్గంలో పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని ప్రతీ బూత్ స్థాయిలో చేయించాలని ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు స్థానిక నాయకులతో కలిసి ప్రతీ బూత్ పర్యటనలో చేసి ప్రతీ ఒక్కరి చేత తానే స్వయంగా దగ్గరుండి సభ్యత్వ నమోదు చేయిస్తున్నారు. పాల్వంచ మండలంలోని జగ్గుతండా ప్రజలు వినోదరావుకు డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వారి గ్రామంలో భారీ ర్యాలీ చేసి సభ్యత్వ నమోదును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బుడగం రవి, దున్నపోతుల రాజు, క్రాంతికుమార్, వంశీ, వీరన్న, ప్రతాప్, కాల్వ సుధాకర్, ప్రసాద్, రామానాయుడు, రహీం, బాలు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి టెన్నిస్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన కలెక్టర్



పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 22 - (ప్రభాతవార్త:
పాల్వంచ పట్టణంలోని శ్రీనివాస్ కాలనీ క్రీడా మైదానంలో జిల్లా స్థాయి టెన్నిస్ టోర్నమెంట్‌కు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడల విలువ నాకు ఎంతో బాగా తెలుసునని, వాటి ద్వారా జీవితంలో ఒక క్రమశిక్షణ నేర్చుకుంటామని, ఎటువంటి ఒత్తిడి అయినా ఎదుర్కొనే సామర్థ్యం



కలుగుతుందని అన్నారు. ప్రతీరోజు ఉదయం లేవడం దినచర్యగా మలుచుకుంటే క్రీడల పట్ల ఆసక్తిగా పెరుగుతుందని, పిల్లలను, తల్లిదండ్రులు, మైదానంలోనే, ఇంట్లోనే ఉంచకుండా కొండలను అవరోధించడం, ప్రకృతికి దగ్గరగా తీసుకెళ్లడం వల్ల వారికి మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని పెంపొందించుకోవచ్చని అన్నారు. మన పాల్వంచలోనే శ్రీనివాసకాలనీ గుట్టలను, చంద్రుగొండ మండలంలోని పెదపాడులో ట్రెకింగ్ స్పాట్లను కూడా నెలలో ఒకటి, రెండుసార్లు వీక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జిల్లా క్రీడల అధికారి పరంధామరెడినడ, ఏసీపీ విజయబాబు, డిప్యూటీ డీఎంహెచ్‌వో సుకృత తదితరులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి సంస్మరణ సభలో కోనేరు




కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 22 - (ప్రభాతవార్త:
జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్‌లో కామ్రేడ్ సీతారాం ఏచూరి సంస్మరణ సభ ఆదివారం జరిగింది. ఈ సభలో కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు కోనేరు సత్యనారాయణ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన పోరాటాలు, త్యాగాలను గుర్తు చేసుకున్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

# కాలనీ వాసుల సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌ను కోరిన కొత్వాల



పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 22 - (ప్రభాతవార్త:
మున్సిపాలిటీ పరిధిలోని నవభారత్ వద్ద ఉన్న శ్రీ వెంకటేశ్వర బృందావనం కాలనీ నివాసులు పలు సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటిని పరిష్కరించేలా మున్సిపల్ అధికారులకు తగు ఆదేశాలు ఇవ్వాలని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు ఆదివారం కలెక్టర్ జితేష్ వి పాటిల్‌ను కలిసి కాలనీ వాసుల సమస్యలను విన్నవించారు. ఇటీవల బృందావనం కాలనీ నుంచే మురికి కాలువను కొంతమంది పూడ్చి వేసిన విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన కలెక్టర్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణరావుతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయనతో పాటు కొండం వెంకన్న, వెంకటేశ్వర్లు, దారా చిరంజీవి, కాలనీ వాసులు ఉన్నారు.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డు అందుకున్న పాషా

ఆళ్ళపల్లి సెప్టెంబర్22 (ప్రభాతవార్త:



మండల కేంద్రంలో ఎంపీపీఎస్ జూకారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మహమూద్ పాషా ఆదివారం హైదరాబాదులోని డాక్టర్ ప్రొఫెసర్ అమృతరావు ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రాంగణంలో తెలంగాణ ఉత్తమ రాష్ట్రఉపాధ్యాయుడిగా డబ్ల్యూ ఈఓ ప్రపంచ అధ్యక్షుల హరి గ్రూప్‌లాప్ ఇండస్ట్రీస్ మనీష్ జిందాల్ వారిచేతులు మీదుగా వార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలో మీరు ఉపాధ్యాయులుగా పని చేస్తూ ప్రజలకు విద్యార్థులకు పర్యావరణ చైతన్యం కలిగిస్తూ అందరిలో స్ఫూర్తి నింపుతున్నందుకు గుర్తింపుగా తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నుకోవడం జరిగిందని ఈ సందర్భంగా అవార్డును ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డు అందున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాని ఉపాధ్యాయులు పాషా అన్నారు.

## 23న జరిగే మహాధర్నాన్ని జయప్రదం చేయండి

నర్సంపేట, సెప్టెంబర్ 22, (ప్రభాతవార్త
భవన నిర్మాణ కార్మిక సంక్షేమ వెల్ఫేర్ బోర్డును ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వడాన్ని నిరసిస్తూ సోమవారం హైదరాబాద్ లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని కార్మికులందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని భవననిర్మాణ కార్యకర్తల సమావేశం పోతరాజు కుమారస్వామి అధ్యక్షతన నిర్వహించారు. పాలడుగుల రమేష్ మాట్లాడుతూ 1996 చట్టం ప్రకారం 2009 నుంచి తెలుగు రాష్ట్రాల్లో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు వెల్ఫేర్ బోర్డు ద్వారా అందిస్తున్నారని నేడు సంక్షేమ పథకాలను కార్మికులకు అందించకుండా కార్పొరేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పి చేతులు దులుపుకుందామని రాష్ట్ర ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు అధికారులు చూస్తున్నారని మండిపడ్డారు.

# పోషకాహారం తల్లి బిడ్డకు పరిపూర్ణ ఆరోగ్యం

### తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే వాటిని తీసుకోవాలి

### పోషణ మహోత్సవంలో తహసిల్దార్ వెల్లడి



<u>చింతకాని, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :</u>
పోషకాహారమే తల్లి బిడ్డకు పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని ఇస్తుందని తాసిల్దాద్ కూరపాటి అనంతరాజు తెలిపారు మండల పరిధిలోని నాగులవంచ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణీలకు, బాలింతలకు శ్రీమంతులు, అన్నప్రసన్న, అక్షరాభ్యాసం వేడుకలు మండల లెవల్ లో శనివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తాసిల్దార్ అనంతరాజు మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగి ఉన్నటువంటి ఆహార పదార్థాలను తీసుకోవాలని ఆయన సూచించారు గర్భిణీలకు బాలింతలకు పోషకాహారం తీసుకోవడం వలన ఆరోగ్యం గా ఉంటారనే దానిపై ఆయన అవగాహన కల్పించారు అంతేకాకుండా వారంలో మూడు రోజులు ఆకుకూరలు ఒకరోజు మాంసం ప్రతిరోజు ఉదయం సాయంత్రం కోడిగుడ్డు కూరగాయల భోజనం తీసుకోవలన్నారు ప్రస్తుతం వ్యాపించే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పసుపు అరటీస్పూన్, మిరియాలు 4 యాలకులు 2 లవంగం 2 అల్లం దాల్చన చెక్క కలిపి ఉన్నటువంటి మిశ్రమాన్ని ఒక గ్లాస్ పాలల్లో మరిగించి మిశ్రమం కలిపి తాగితే ఈ వ్యాధులు సక్రమించుకుండ ఉంటాయని తద్వారా బాలింతలకు ఇయ్యూనిటీ పెరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అర్ రామయ్య, మండల వైద్యాధికారి షేక్ అల్తాఫ్, సిడిపిఓ చావా కమల ప్రియ అడిషనల్ సిడిపిఓ బి శివకుమారి, శారద శాంతి, సూపర్వైజర్లు ఎం పద్మావతి, టి విజయలక్ష్మి, ఏఎన్ఎం నర్సమ్మ, ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్లు తదితులు పాల్గొన్నారు.

# ఏచూరి మరణం దేశ రాజకీయాలకు తీరని లోటు




<u>మధిరరూరల్, ప్రభాతవార్త:</u>
ఏచూరి సీతారాం మరణం సీపీఎం పార్టీకి, దేశ రాజకీయాలకు తీరని లోటని మాజీ జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. కామ్రేడ్ ఏచూరి సీతారాం సంస్మరణ సభ ఆదివారం మధిరలోని టీవీఎం పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ చైతన్యం, అభ్యుదయం, ఆచరణ అంతిమ విజయం మార్క్సిజం ఇదే సీతారాం ఏచూరి మనకిచ్చిన సందేశం అని కొనియాడారు. దేశం కోసం జీవితంతోపాటు దేహాన్ని ఇచ్చేసిన దిశాలి అని పేర్కొన్నారు. దేశ రాజకీయాల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తిని కలిగిస్తూ సమయం వచ్చినప్పుడు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ విధానాలను కూడా విభేధించి ఎమర్జెన్సీ సమయంలో ఇందిరాగాంధీకి సైతం భయపడని వ్యక్తి ఏచూరి అని అన్నారు. పేదలు, ప్రజాస్వామిక వాదులకు ప్రభుత్వ విధానాలు ఉపయోగపడాలని నిరంతరం పాటుపడిన వ్యక్తి అని చెప్పారు. ఎస్ఎఫ్ఐ నుంచి సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శిగా దశాబ్దాలపాటు ఆయన ప్రజల కోసమే పనిచేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకుడు బెజవాడ రవిబాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, ఎంఆర్పీఎస్ నాయకుడు సునీల్, సీపీఎం నాయకులు మందా సైదులు, తేలప్రోలు రాధాకృష్ణ, రాంనర్సయ్య, దిరిశాల జగన్మోహన్‌రావు, విల్సన్, మధు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, సానుభూతిపరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలపై పోరుబాట



<u>బోనకల్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త</u>
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు చింతలచెర్వు కోటేశ్వరరావు అన్నారు. బోనకల్‌లో సిపిఎం గ్రామశాఖ మహాసభ భూక్యా జూలు అధ్యక్షతన ఆదివారం జరిగింది. తొలుత మహాసభల ప్రారంభ సూచికగా పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు బిల్లా విశ్వనాథం ఎగర వేశారు. ఈ మహాసభల సందర్భంగా సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి, పలువురు అమర వీరుల చిత్ర పటాలకు పూలమాలల వేసి నివాల్లర్పించారు. ఈ మహాసభలో చింతలచెర్వు కోటేశ్వరరావు, దొండపాటి నాగేశ్వరరావులు మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ దేశ ప్రజలను మోసం చేస్తుందన్నారు. కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మికుల హక్కులను కాల రాసిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ.2 లక్షల లోపు రుణమాఫీ చేస్తామని ప్రకటించిందని కాని అమలు చేయకుండా మోసం చేస్తుందని విమర్శించారు. రైతుల రుణమాఫీపై కేసిఆర్ అనుసరిస్తున్న మోసపు విధానాలనే కాంగ్రెస్ కూడా అనుసరిస్తుందన్నారు. అనంతరం గ్రామశాఖ కార్యదర్శిగా ఉప్పర శ్రీనును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ పంతు, సిపిఎం మండల కమిటీ సభ్యులు పిల్లలమర్రి వెంకట అప్పారావు, కిలారు సురేష్, బూర్గుల అప్పాచారి, తెల్లాకుల శ్రీనివాసరావు, కందికొండ శ్రీనివాసరావు, కూచిపూడి మురళీకృష్ణ, సిఐటియు మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు, నాయకులు దారగాని కృష్ణమూరినత, చన్న లక్ష్యాద్రి పాల్గొన్నారు.

## నకిలీ విలేకర్లపై చర్యలు తీసుకోవాలి

<u>బోనకల్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త</u>
అక్రమ వసూళ్లు, బెదిరింపులకు గురి చేసే నకిలీ విలేకర్లపై చర్యలు తీసుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం ఆదివారం నిర్వహించారు. మండలంలో ఎన్నడు లేని విధంగా కొంతకాలంగా కొంతమంది విలేకర్ల ముసుగులో యథేచ్ఛగా పాల్పడుతూ జర్నలిస్టు వృత్తిని కించపరుస్తున్నార్నారు. మండలంలోని అధికారులకు, రాజకీయ నేతలకు, వ్యాపారస్తులకు, పాఠశాల యాజమానులకు, హస్పిటల్ వైద్యులను ప్రముఖ దినపత్రికల విలేకర్లమంటూ అక్రమ వసూళ్లకు, బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు. విలేకర్లమంటూ మండలంలోని పెద్దబీరవల్లి గ్రామానికి చెందిన దేగల వేలాద్రి, మరికొందరు మండలంలోని అధికారులను, వ్యాపారస్తులను రాత్రివేళల్లో, తెల్లవారు జామున బెదిరింపులకు గురి చేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతన్నారన్నారు. ఇలాంటి వసూళ్లకు పాల్పడే వారివల్ల నిజమైన పత్రికల్లో పని చేస్తున్న విలేకర్లపై చులకన భావం కలిగి విలేకర్ల ప్రతిష్టకు భంగం కలుగుతుందన్నారు. ప్రభుత్వ అధికారులు, వ్యాపారస్తులు, న ం న ల య జ వ న్య ం



ఇటువంటి విలేకర్లపై పోలీసు అధికారులకు ఫిర్యాదు చేయాలని, బాధితులకు సిపిఐ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. విలేకర్లు కాకున్నా ప్రెస్ స్టిక్కర్లు పెట్టుకుని వాహనాలు నడుపుతున్నారని, పోలీసు అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నకిలీ విలేకర్ల అగడాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## తెలుగు బుక్ఆఫ్ వరల్డ్ రికార్డ్సులో డాక్టర్ శశిశ్రీకి చోటు



<u>మధిరరూరల్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:</u>
మధిరలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో సంగీత ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న డాక్టర్ కోటి శశిశ్రీ 108రామదాసు భక్తి కీర్తనలు ఆలపించి తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్సులో స్థానం దక్కించుకున్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని త్యాగరాయ ద్యానసభలో అన్నమయ్య కళాసమితి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్సు చీఫ్ అబ్జర్వర్ అండ్ జ్యూరీ సభ్యులు టీవీ.అశోక్‌కుమార్, వనపర్తి పద్మావతి, ఆర్గనైజర్ శ్రీమాల్యాద్రి, అన్నమయ్య కళాసమితి అధ్యక్షులు సుమలతలు శశికళకు అవార్డును అందజేశారు.

## వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ



<u>మధిరరూరల్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:</u>
మధిరలోని పలు కాలనీల్లో వరదలకు నిరాశ్రయులైన బాధితులకు ఆదివారం మధిర సేవసమితి ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. సేవసమితి అధ్యక్షుడు పల్లపోతుల ప్రసాదరావు పలువురి దాతల సహకారంతో సమకూర్చిన నిత్యావసర సరుకులను వరద బాధితులకు అందించారు. ఈ కార్యక్రమంలో దాతలు ఆళ్ల కృష్ణ, కోరంపల్లి చంటి, బూరెల రూప, దాచేపల్లి రాము, మాటూరి మురళీకృష్ణ, మువ్వా రామకృష్ణ, కోమటీడి శ్రీనివాసరావు, వేముల నవీన్‌కుమార్, షేక్. జహంగీర్, బాహటం వనజ, కపిలవాయి జగన్మోహన్‌రావు, కోమటి సుధాకర్‌రావు, దొడ్డా వెంకటనారాయణ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి బిపి నాయక్ చేయూత

<u>బోనకల్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త</u>



స్థానిక మండల కేంద్రంలోని ఎస్టీ కాలనీలో ఇటీవల ప్రమాదానికి గురైన బదావత్ సైదులు కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు బిపి నాయక్ పరామర్శించారు. ప్రమాదంలో సైదులు కంటికి గాయం అవడం, కొంతమేర చూపు మందగించడం దురదృష్టకరమని, త్వరగా కోలుకోవాలని వారి కుటుంబానికి రూ. ఐదువేల తక్షణ ఆర్థిక సాయం అందించారు. వారికి కుటుంబానికి కాంగ్రెస్ ఎల్లపుడు అండగా ఉంటుందన్నారు. కంటి చికిత్సకు తప్పకుండా సహకరిస్తామని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్ సైదా నాయక్, కాంగ్రెస్ మండలాధ్యక్షులు గాలి దుర్గారావు, యూత్ మండలాధ్యక్షులు భూక్యా భద్రు నాయక్, నాయకులు సురేష్, సూర్య, సుమన్, గోపి, తరుణ్, ఉపేందర్, పాల్గొన్నారు.

# వందనం పంచాయతీలో కిరికిరి

**తాజా కార్యదర్శి తీరుపై మాజీ కార్యదర్శి విసుగు**

**లక్షలు పెట్టి పనులు చేయించా**

**తాజా కార్యదర్శి ఇవ్వనని అంటున్నాడు**

**తాను 50రోజులుకు రూ. 70వేలు డ్రా చేసుకున్నాడు**

**7 నెలలు అవుతున్న డబ్బులు కొట్టడం లేదు**

**పై అధికారులు చెప్తే కొట్టాలని రూల్ ఏమైనా ఉందా**

**నిన్ను ఎవ్వడు పెట్టుబడి పెట్టమని చెప్పారు**

**దిక్కున కాడ చెప్పుకో అంటూ బెదిరింపులు**

**ఆవేదనలో వందనం మాజీ పంచాయతీ కార్యదర్శి మహేష్**




**చింతకాని, ప్రభాతవార్త**

గ్రామ పంచాయతీ పనులు కుంటుపడకుండా పంచాయతీ అభివృద్ధి కోసం గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలను పరిష్కరించడం కోసం అప్పులు తెచ్చి రూ. లక్షల్లో పెట్టుబడి పెట్టానని, అలా 7నెలల పాటు సుమారు రూ. 2లక్షలు 70వేల వరకు అప్పు తెచ్చి గ్రామ పంచాయతీలో ట్రాక్టర్ డిజిల్, పైప్‌లైన్‌లు లీకేజీ, గేట్‌వాల్ లీకేజీ, నీటి ఎద్దడి రాకుండా పెట్టుబడి పెట్టి పని చేయించానని, ఇప్పుడున్న పంచాయతీ కార్యదర్శి డబ్బులు ఇవ్వటం లేదని గతంలో పనిచేసిన వందనం పంచాయతీ కార్యదర్శి చెవుల మహేష్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని వందనం గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శిగా సుదీర్ఘ కాలం పాటు చెవుల మహేష్ పని చేశారు. ఫిబ్రవరి నుంచి ప్రత్యేక అధికారుల పరిపాలనలో సుమారు 7నెలల పాటు పంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయక పోవడంతో అప్పు తెచ్చి సుమారు రూ. 2లక్షల 70వేలు పంచాయతీ అభివృద్ధికి పెట్టుబడి పెట్టానని ఆయన తెలిపారు. ఫిబ్రవరి 1వ తేదీతో సర్పంచ్‌ల పదవి కాలం పూర్తి కావడంతో అప్పటి నుంచి నుంచి రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ అధికారి పరిపాలన కొనసాగించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి నుంచి నేటి వరకు ప్రత్యేక అధికారులు పరిపాలన గ్రామాల్లో నడుస్తుంది. ఈ 7నెలల వ్యవధిలో గ్రామ పంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీలకు నిధులు మంజూరు చేయక పోవడంతో అప్పులు తెచ్చి పంచాయతీలో సంబంధించిన నీటి ఎద్దడి బలంగా ఉన్నటువంటి గ్రామపంచాయతీలో అటువంటి నీటి ఎద్దడి లేకుండా ప్రజల నిత్యం ఎదుర్కొంటున్నా తాగునీరు సమస్యను పరిష్కరించే వాడినని తెలిపారు. అదే విధంగా ట్రాక్టర్ డీజిల్, పైప్‌లైన్‌లో లీకేజీ గేట్ వాల్స్ లీకేజీ అధికారికి, అనాధికారిక ఇతరత్రా పనులు చేయించానని వాటికి సంబంధించిన బిల్లులు ఖర్చులు సుమారు 7నెలల వ్యవధిలో రూ. 2లక్షల 70వేలు అప్పు తెచ్చి పెట్టుబడి పెట్టడం జరిగిందని మహేష్ తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులను బదిలీ చేయడంతో తాను బోనకల్ మండలం కలకోట పంచాయతీ కార్యదర్శిగా బదిలీ అయ్యానని తెలిపారు. ఈ లోపు కేంద్ర ప్రభుత్వం నుంచి పంచాయతీకి కొంత మేరకు నిధులు మంజూరు కావడం జరిగిందని, వాటిలో నుంచి పంచాయతీకి తక్షణ అవసరమైన నిధిని ఉంచుకొని మిగిలిన కొంత మేర డబ్బులు నాకు కట్టమని అడుగుతుంటే ప్రస్తుతం కార్యదర్శిగా పనిచేస్తున్న శ్రీనివాసరావు నిన్ను ఎవ్వడు పెట్టమన్నాడు. అధికారులు చెప్తె పెట్టాలని రూల్ ఉందా... నువ్వు దిక్కున్న కాడ చెప్పుకో నేను నీకు డబ్బులు కొట్టేది లేదంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని అన్నారు. తాను 50 రోజులకు 70వేలు ఖర్చు పెట్టానని, తన డబ్బులు ముందు కొట్టుకోవాలని ఆ తర్వాత పంచాయతీలో ఇతర పనులు ఉన్నాయని, వాటికి మాత్రమే ఖర్చు పెడతాను తప్ప ఖర్చు పెట్టిన డబ్బులను నేను కొట్టనని, సదరు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు చెప్పున్నాడంటూ మహేష్ వాపోయాడు తన ఆర్థిక పరిస్థితి దయనీయంగా మారిందని, తెచ్చిన డబ్బులకు వడ్డీలు పెరుగుతున్నాయని ఇట్టి విషయంపై స్పెషల్ అధికారి ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్ళి వారి సమక్షంలోనే ప్రస్తుత పంచాయతీ కార్యదర్శిని మందలించినా గాని నేను ఎవ్వరు చెప్పినా వినను నేను చేసేదే లేదంటూ బీష్మించుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. తెచ్చిన అప్పు వడ్డీలు భారమైపోతున్నాయని నిరుపేద కుటుంబానికి చెందిన నాకు బ్రతుకు జీవనం కూడా ప్రమాదకర స్థాయికి చేరిందని పంచాయతీ కార్యదర్శి చెవులు మహేష్ మన స్థావనకు గురవుతున్నాడు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తనకు రావలసినటువంటి పంచాయతీలో డబ్బులు ఇప్పించి తన కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**- దఫాలవారీగా జమ చేయిస్తా.... : స్పెషల్ అధికారి వీరభద్రం నాయక్**

పంచాయితీలో నిదులు లేక ముందస్తుగా పంచాయితీ అభివృద్ధి కోసం పెట్టుబడి పెట్టిన పంచాయితీ కార్యదర్శి చెవుల మహేష్‌కి ప్రస్తుతం కార్యదర్శి డబ్బులు ఇవ్వటం లేదని దానిపై వార్త స్పెషల్ అధికారి వీరభద్రం నాయక్‌ను వివరణ కోరగా గ్రామ పంచాయితీకి వచ్చే నిధులలో దఫా దఫాలుగా గతంలో పెట్టుబడి పెట్టిన పంచాయతీ కార్యదర్శి చెవులు మహేష్‌కు జమచేస్తామని ఆయన తెలిపారు.



## మణుగూరులో పోలీసుల తనిఖీలు

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 22 :**

మణుగూరు మండలంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో మండల కేంద్రంలోని ప్రధాన కూడళ్లతో పాటు రామానుజవరం, విజయనగరం, పీవీకాలనీ క్రాస్‌రోడ్డు తదితర ప్రాంతాల్లో మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి పర్యవేక్షణలో సీఐ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై మేడా ప్రసాద్ పోలీస్ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. వాహనాలను తనిఖీ చేసి అనుమానిత వ్యక్తుల వివరాలు సేకరించి సోదాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి

**- అత్యున్నతస్థానంలో నిలబడాలి**

**- మణుగూరు శ్రీవిద్యకృష్ణవేణి జూనియర్ కాలేజీ ఫ్రెషర్స్‌డే వేడుకల్లో డీఎస్పీ రవీందర్‌రెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 22 :**





విద్యార్థులు మంచి క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు పట్టణంలోని స్నేహాగార్డెన్స్ నందు నిర్వహించిన శ్రీవిద్య కృష్ణవేణి జూని యర్ కాలేజీ ఫ్రెషర్స్‌డే వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సోషల్‌మీడియా, మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. జీవితంలో అత్యున్నత స్థానంలో నిలబడాలనే లక్ష్యంతో చదువుకోవాలన్నారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ పుచ్చకాయల శంకర్ మాట్లాడుతూ.. పట్టుదలతో విద్యను అభ్యసించి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి తల్లిదండ్రులకు, కళాశాలకు కీర్తిప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా 2023-24 విద్యాసంవత్సరంలో రాష్ట్రస్థాయి, డివిజన్ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పి.సారంగపాణి, బద్దం శ్రీనివాసరెడ్డి, నూకారపు రమేష్, ప్రిన్సిపాల్ పి.నాగేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## గాలి దుమారానికి నేలకొరిగిన భారీ వృక్షం

**భద్రాచలం-చర్ల రహదారిపై రాకపోకలకు అంతరాయం**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**



దుమ్ముగూడెం మండలంలోని ఆదివారం సాయంత్రం గాలి దుమారంతో కూడిన వర్షానికి చిన్న బండి రేవు గ్రామ సమీపంలో భద్రాచలం-చర్ల ప్రధాన రహదారిపై ఒక భారీ వృక్షం నేలకొరిగింది. దీంతో ఆ ప్రధాన రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. సమాచారం తెలుసుకున్న అధికారులు భారీ వృక్షాన్ని తొలగించారు. దీంతో సుమారు 2 గంటల పాటు నిలిచిపోయిన వాహనాల రాకపోకలు పునరుద్ధరణ అయ్యాయి. అలాగే విద్యుత్ సరఫరా కూడా నిలిచిపోవడంతో విద్యుత్ శాఖ అధికారులు స్పందించి విద్యుత్‌ను పునరుద్ధరించారు.

## సాదు రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిత్యావసరాల పంపిణీ



**ఖమ్మం,సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**

నగరంలోని వెంకటేశ్వరనగర్, బొక్కల గడ్డ, కరుణగిరి, ధంసలాపురం కాలనీ వరద బాధితులకు స్థానిక శ్రీ రామకృష్ణ విద్యాలయం 1990బ్యాచ్ విద్యార్థులు, కాంగ్రెస్ నాయకుడు సాదు రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో బియ్యం, నిత్యవసర వస్తువులను ఉచితంగా అందజేశారు. స్థానిక వెంకటగిరి ఫ్లైఓవర్ సమీపంలోని గోడౌన్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని బాధితులకు వాటిని అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బాధితులకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో జిల్లా మంత్రులు తుమ్మల పర్యవేక్షణలోజిల్లా అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్ఞానకుమార్, రవీందర్, ప్రభాకర్, రాంబాబు, శ్రీనివాస్, వెంకట్, వీర ప్రకాష్, రవికుమార్, ఎం.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# దళారులకు కొమ్ముకాస్తున్న మార్కెట్ !

## మళ్లీ నష్టపోతున్న పెసర రైతులు

### వ్యవసాయశాఖ మంత్రి ఇలాకాలో అధికారుల అడ్డగోలు తీరు

### మద్దతు ధర లభించకుండా ప్రైవేటు దళారుల వైపు నెట్టేస్తున్నారు...!

**ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**





అది ఏ రకమైన పంట అయినా కానీ, మార్కెట్‌కు తీసుకు వచ్చినప్పుడు వారికి మేలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. కానీ ఖమ్మం వ్యవసాయ మార్కెట్ తీరులో మాత్రం ఎటువంటి మార్పు కనిపించడం లేదు. మంత్రి ఆదేశాలను ఇక్కడి అధికారులు కొందరు బుట్టదాఖలు చేశారు. మార్కెట్ నామ్స్ ప్రకారం పెసలు క్వాలిటి తేమశాతం ఉన్నప్పటికిని ఆ పెసలు కొనుగోలు చేయకుండా అక్కడే అధికారులు రైతులను ముప్పతిప్పలు పెడుతున్నారు. కొండిచెర్ల మండలానికి చెందిన పాషా అనే ఒక రైతు తన పెసలు నాంస్‌కి లోబడి ఉన్నాయా లేవా అనే అంశంపై సమగ్రంగా పరీక్షించాలని అవి అత్యంత క్వాలిటీగా ఉన్నప్పటికిని కొనుగోలు చేయకుండా పక్కకుతోసేయడంపై అతను అక్కడి సిబ్బందిపై అగ్రహం వ్యక్తం చేశాడు. అక్కడ సిబ్బంది మాదేముంది మా పై అధికారి డిఎం చెప్పినట్లు మేము చేస్తున్నాం అంటూ వారు సమాధానం చెప్పే ప్రయత్నం చేసిన సందర్భంగా కూడా క్వాలిటీ తేమశాతం సక్రమంగా ఉన్నప్పటికి కొనుగోలు చేయకుండా ప్రైవేటు వారికి అప్పజెప్పమని మీ అధికారి చెప్పరా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పిన మాట మీరు వినడం లేదా అంటూ కూడా రైతు నిలదీశాడు. ఇదంతా అతను సెల్ ద్వారా వీడియోలో చిత్రికరించాడు అంత పెద్ద స్థాయిలో గొడవ పెట్టుకుంటే అన్ని రకాలుగా క్వాలిటీ ఉన్న ఆ పెసలు కొనుగోలు చేశారు. కానీ మరో మూడు గ్రామాలకు సంబంధించిన రైతులకు చెందిన పెసలు మాత్రం అక్కడే ఉన్నాయి. వాటిని కొనుగోలు చేయకుండా అధికారులు పక్కకు నెట్టేశారు. గవర్నమెంట్ ప్రకటించిన మద్దతు ధరప్రకారంగా క్వింటాలకు 8682కాగా, ప్రైవేటు దళారులు మాత్రం 6000 నుంచి 7000 వరకు చెల్లిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం పెసలు 12శాతం తేమ కలిగి ఉంటే ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. కానీ అదే కొనుగోలు శాతం కలిగి రంగుతో సహా, క్వాలిటీ కలిగిన పెసలు కూడా కోనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందిపెడుతున్నారని పెసర రైతులు ఆరోపిస్తున్నారు. బుధవారం రోజు కూడా ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కి దాదాపు 100 క్వింటాళ్ల వరకు పెసలు రాగా వాటిలో 50శాతం కూడా ప్రభుత్వ అధికారులు కొనుగోలు చేయలేదని రైతులు చెబుతున్నారు. అసలే వర్షాల కారణంగా ప్రకృతి వైపరీత్యాలతో పెసర పంట గణనీయంగా తగ్గింది. ఎకరానికి గరిష్టంగా రెండు క్వింటాల వరకు మాత్రమే పెసలు పండాయి. వీటికి కనీసం ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర అయినా లభిస్తే రైతుకు కనీస ఖర్చులు అయినా వస్తాయని రైతులు ఆశిస్తున్నారు.

**– ప్రైవేటుకు మేలు చేసేందుకే మార్కెట్ అధికారుల తపన –**

ప్రైవేటు వ్యాపారులకు మేలు చేయడం కోసం ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్‌లో పనిచేస్తే కొంతమంది అధికారులు తపన పడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నాసరకంగా కొనుగోలుకి పూర్తి స్థాయిలో అర్హత కలిగిన పెసలను కూడా కొనుగోలు చేయకుండా రైతులతో వాదనకు దిగి అది తక్కువ ఉంది ఇది తక్కువ ఉంది అంటూ పేర్లు పెట్టి వాటిని కొనుగోలు చేయకుండా పక్కకు నెట్టేయడం వల్ల రైతులు ఒకరోజు లేదా రెండు రోజులు ఉండి అక్కడ ఇక కొనుగోలు చేసి అవకాశం లేదని అనిపించగానే ఆ పక్కనే రెడీగా ఉన్నటువంటి ప్రైవేట్ వ్యాపారులు క్వింటాకు 1000 నుంచి 1500 రూపాయలు తగ్గించి వెంటనే కొనుగోలు చేస్తున్నారు. వ్యవసాయ మార్కెట్లో పనిచేస్తున్న కొంతమంది అధికారులు ఈ విధంగా చేయడం వల్ల ప్రైవేటు వ్యాపారులకు లక్షల్లో మేలు జరుగుతుందని ప్రచారం ఉంది గత సంవత్సరం కూడా భారీగా ఇటువంటి దాంట్లో చేతులు మారాయని ఆరోపణలు వచ్చాయి. 8వేలకు పైగా క్వింటాకు ప్రభుత్వం చెల్లించే అవకాశాన్ని పక్కకు నెట్టేయడం వల్ల రైతు దళారి ద్వారా ప్రైవేటు వ్యక్తుల ద్వారా 1500 ఒక క్వింటాకు నష్టపోతున్నారు. ఈ 1500 నష్టపోయే విషయంలో కూడా అటు దళారులకు మేలు చేసేందుకు సహకరిస్తున్న కొంతమంది స్వార్ధపరులైన అధికారుల మద్య వాటాలు నడుస్తున్నాయని ప్రచారం జరుగుతోంది. ఈ విషయంపై సమగ్ర దృష్టి సారించి ముందుగానే చర్యలు చేపడితే తప్ప పెసర రైతుకి మళ్లీ భారీ నష్టం జరగకుండా ఎవరు ఆపలేరని కొందరు వ్యాఖ్యలు ఇస్తున్నారు. ఇదిలా ఉండగా ఖమ్మం వ్యవసాయ మార్కెట్ పాలకమండలి లేకపోవడం కూడా ఈ సందర్భంలో ఒక శాపమని కొంతమంది అంటున్నారు. దీనిపై మంత్రి తుమ్మల ప్రత్యేక దృష్టి సారించాలని ఇటు అధికారులు అటు ప్రైవేటు దళారుల మద్య జరుగుతున్న వ్యవహారాలపై ఆయన దృష్టిసారించాలని కొంతమంది రైతులు రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# శ్రీ చైతన్య విద్యా సంస్థల చేయూత

### విద్యాబోదనే కాదు విపత్కర పరిస్థితులో కూడా శ్రీ చైతన్య విద్యా సంస్థలు స్పందించడం సంతోషదాయకం - డా.తుమ్మల యుగంధర్

**ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**

స్థానిక మమత హాస్పిటల్ రోడ్డు నందు గల శ్రీ చైతన్య ఒలంపియాడ్ స్కూల్ గ్రౌండ్స్‌లో వరద బాధితుల సహాయార్ధం ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజకీయవేత్త, వ్యవస్థాపకుడు, సామాజిక కార్యకర్త తుమ్మల యుగంధర్ ఖమ్మం జిల్లా డిసిసి ప్రెసిడెంట్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. బోధనకే పరిమితం కాకుండా ఇలాంటి విపత్కర పరిస్థితులో కూడా శ్రీ చైతన్య విద్యా సంస్థలు ముందుకు రావడం అందరికి ఆదర్శనీయం అని యుగంధర్ పేర్కొన్నారు. కనీవినీ ఏరుగని రీతిలో సంభవించిన వరదలు కారణంగా నష్టపోయిన అధ్యాపకుల, విద్యార్థులు కుటుంబాలకు ఇలా సహాయం చేయటం హర్షనీయం అని పువ్వాల దుర్గాప్రసాద్ అభిప్రాయపడ్డారు. విద్యా సంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్న సాయం చేసే చేతులు మిన్న అన్న నానుడికి శ్రీ చైతన్య ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఈరోజు వరదలు కారణంగా నష్టపోయిన దాదాపు70 మంది అధ్యాపకులు, 300 మంది విద్యార్థుల కుటుంబాలకు సుమారు 10లక్షల రూపాయల ఆర్థిక సహాయం, పుస్తకాల వితరణ కార్యక్రమాన్ని ఖమ్మం శ్రీ చైతన్య విద్యా సంస్థలు చేపట్టిందని వ్యక్తం చేశారు. త్వరలో ముఖ్యమంత్రి సహాయనిధికి 25లక్షల రూపాయల చెక్కును శ్రీ చైతన్య విద్యాసంస్థల తరుపున వరద బాధితుల సహాయార్ధం జౌళి, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ద్వారా అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆళ్ల నీరిష అంజిరెడ్డి, నిర్మల్ హృదయ్ విద్యాసంస్థల చైర్మన్ సాంబశివారెడ్డి, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా ముస్లీం మైనార్టి సంఘం అధ్యక్షుడు హెస్సెన్, శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, మల్లెంపాటి సాయిగీతిక, ఎజియం చేతన్ మాధుర్, కళాశాల పాఠశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపక సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



## ఖమ్మం మార్కెట్లోకి నూతన ఉత్పాదన ఇంప్లిసిట్ విడుదల

**ఖమ్మం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**



భారతీయ బహుళ జాతీయ సంస్థ పారిజాత్ ఇండస్ట్రీస్ అండ్ ప్రైవేట్ లిమిటెడ్ ఇండియా అధునాతన సాం కేతిక పరి శోదనతో రూపొం దించిన ఇంప్లిసిట్ కీటకనాశిని పురుగుల మందును ఆదివారం ఖమ్మంనగరంలోని గల వైరా రోడ్డు గల హోటల్ సూర్యతేజాలో సంస్థ సౌత్ డిజిఎం యు.శ్రీనివాసులు రెడ్డి మార్కెట్లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రకాల క్రిమి సంహారక మందులతో పాటు మొక్కలకు పోషకాలు అందించే ఉత్పత్తుల పోర్ట్ పోలియో పారిజాత్ అని పేర్కొన్నారు. ఇంప్లిసిట్ పత్తి, సోయా, మిరప, కూరగాయల పంటల్లో వచ్చు రబ్బరు పురుగు, లద్దేపురుగు, తామర పురుగు, నల్లిజాతల నివారణకు ఇంప్లిసిట్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రీజినల్ హెడ్ రాజేందర్, మార్కెటింగ్ మేనేజర్ వి.ప్రసన్నకుమార్, ఖమ్మం టెర్రిటరీ మేనేజర్ పవన్‌కుమార్, నల్గొండ టెర్రిటరీ మేనేజర్ రాజశేఖర్, డివిజనల్ మార్కెటింగ్ హెడ్ మధుసూదన్‌రావు, డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన ఎస్‌కె అంజాద్ పాషా కల్చరల్ అసోసియేషన్ ఖమ్మం వారి గాన మాధురి

**ఖమ్మం కల్చరల్, సెప్టెంబర్22, ప్రభాతవార్త:**



ఖమ్మం గాంధీచౌక్ వర్తక సంఘ భవనంలో ఎస్‌కె అంజాద్ పాషా కల్చరల్ ఆసోసియేసన్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో సినీ మధుర గీతాలు గాన మాధురి అలరించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్‌చ, సుధా డైరెక్టర్ ముక్తర్ షేక్ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ప్రముఖ సీనియర్ గాయకుడు ఎస్‌కె అంజాద్ పాషా, సీనియర్ గాయకులు ఎస్‌కె అంజాద్ పాషా, కె.జనార్ధన్‌రావు, యండి.జాఫర్, ఎస్.ప్రకాష్, ఆకుల గణపతిరాజు, గాయనీమణులు సీనియర్ గాయకురాలు మాలతీనాయుడు, క్రిష్ణ శబరి, స్వప్న, తదితరులు పాల్గొని మధుర గీతాలను ఆలపించారు. దీనిలో భాగంగా ఖమ్మం ఘంటసాల సింగర్ దేవిప్రియను సన్మానించారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతులుగా రవీందర్, మొగిలి, రాంబాబులు వ్యవహరించారు. కళాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. దీనికి ప్రత్యేక సౌండ్ సిస్టంను తిరుమల సౌండ్ సిస్టం వారు అందించారు.




# ప్రైవేటు సెక్యూరిటీ, ఓబీవర్కర్లకు లాభాలవాటా చెల్లించాలి

## - మణుగూరు ఏరియా ఇన్‌చార్జి ఎస్వోటూ జీఎంకు ఐఎఫ్‌టీయూ వినతి

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 22 :*



సింగరేణి లాభాలవాటా కాంట్రాక్టు కార్మికులతో పాటు ఓబీవర్కర్లకు, ప్రైవేటు వాహనడ్రైవర్లకు, సెక్యూరిటీగార్డులకు ఇవ్వాలని కోరుతూ మణుగూరు ఏరియా ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఆదివారం ఏరియా ఇన్‌చార్జి ఎస్వోటూ జీఎం వెంగలరావుకు నాయకులు వినతిపత్రం అందజేశారు. సింగరేణి సంస్థ యాజమాన్యం అందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.మంగీలాల్, పూజారి రామారావు, రవికిరణ్, షేక్ అసద్, అనిల్, బాలు, రమేష్, కిరణ్, రామ్‌అవతార్, టి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జీలతో ఆర్యవైశ్యుల నిరసన

*జనగామ టౌన్, సెప్టెంబరు 22 (ప్రభాతవార్త) :*



జనగామ ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జీల తోనిరసన కార్యక్రమం చేపట్టారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్పుచేస్తూ రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపినందుకు ఆదివారం జనగామ పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని పట్టణ ఆర్యవైశ్యసంఘం ప్రధాన కార్యదర్శి గట్టు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు సేవలను గుర్తించి తెలుగు విశ్వవిద్యాలయానికి అమరజీవి పొట్టి శ్రీరాములు అని నామకరణం చేస్తే ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం సురవరం ప్రతాప్‌రెడ్డి పేరుపెట్టాలని అమరజీవి పేరు మార్చడం సమంజసం కాదని ప్రతాప్‌రెడ్డి పేరును వేరే ఇంకో కొత్త పథకానికి పెట్టాలి కానీ ఉన్న పేరు మార్చి పెట్టడం సమంజసం కాదని, ఇలా పెట్టడం ఆర్యవైశ్యులను కించపర్చడమేనని, వెంటనే క్యాబినెట్ ఆమోదాన్ని ఉపసంహరించుకొని పొట్టిశ్రీరాములు పేరును తెలుగు విశ్వవిద్యాలయానికి ఉంచాలని లేనిపక్షంలో భవిష్యత్‌లో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని వారు డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పోకల లింగయ్య, ఐవీఎఫ్ జిల్లా అధ్యక్షులు బిజ్జాల నవీన్, జనగామ జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు మహంకాళి హరిశ్చంద్రగుప్తా, మహాసభ ప్రధాన కార్యదర్శి జైనరమేష్, నాయకులు లగిశెట్టి వీరలింగం, గొడిశాల శివరామకృష్ణ, గట్టు శ్రీను, ఐత శ్రీనివాసులు, గండె వేణు, కందుకూరి శ్రీనివాస్, అల్లాడి మహేశ్వర్, బెల్దె శ్రీధర్, గౌరిశెట్టి బాలలింగం, ఎర్రం ప్రసాద్, కాసం విజయ్‌కుమార్, నాళ్ల మధు, కందుకూరి కైలాస్, కొడితాల చంద్రమోహన్, బెల్దె అంజయ్య, లగిశెట్టి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు పేరుమార్పు నిర్ణయం వెనక్కి తీసుకోవాలి

## - ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు దోసపాటి వెంకటేశ్వరరావు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 22 :*



పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును సురవరం ప్రతాపరెడ్డిగా పేరు మార్చే నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మణుగూరు ఛాంబర్‌ఆఫ్‌కామర్స్ అధ్యక్షులు దోసపాటి వెంకటేశ్వరరావు అన్నారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టిశ్రీరాములు పేరు తెలుగువిశ్వవిద్యాలయానికి తొలగించడం అమానుషమైన చర్య అన్నారు. స్వాతంత్ర్యోద్యమంలో మహాత్మాగాంధీ వెంట నడిచిన మహానాయకులు పొట్టిశ్రీరాములు అని అన్నారు. సత్యం, అహింస, శాంతి మార్గాలను తూచాతప్పకుండా పాటించి సభర్మతి ఆశ్రమంలో గాంధీ వెంట నడిచారన్నారు. అదేస్ఫూర్తితో హరిజనోద్ధరణ కార్యక్రమం ద్వారా హరిజనులను ప్రతి దేవాలయంలో ప్రవేశించేలా ఉద్యమం చేపట్టి సాధించారన్నారు. తెలుగుజాతి ఐక్యత కోసం 58రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి అశువులుబాసిన పొట్టిశ్రీరాములు వంటి మహనీయుని పేరు మార్చే నిర్ణయం వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిర్ణయంపై అన్ని జిల్లాలు, మండలాల నుంచి ముఖ్యమంత్రికి, ప్రభుత్వ ప్రతినిధులకు వినతిపత్రాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ విషయంపై ఆర్యవైశ్యులందరూ ఏకమై భవిష్యత్తులో మరిన్ని ఆందోళనా కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధమని ఆయన తెలిపారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సీపీఐ నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 22 :*



మణుగూరు మండలంలోని రామానుజవరం గ్రామ మాజీసర్పంచ్ బాడిశ సతీష్ తండ్రి బాడిశ పెదరాములు మృతిచెందడంతో ఆదివారం సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే.షాబీర్‌పాష, రాష్ట్రకార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారిలు మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు, మండల పట్టణ కార్యదర్శులు జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్, యడారి రమేష్, సర్వర్, కొంగర సతీష్, కామిశెట్టి రామారావు, నోముల రవి, డొంక రాములు, ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 22 :*

మణుగూరు పట్టణంలో బులియన్ మర్చంట్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ విజయవిఘ్నేశ్వరస్వామి 27వ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అసోసియేషన్ వారు తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 2500మంది పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌ను పరామర్శించిన ఝాన్సీరెడ్డి

*రాయపర్తి, సెప్టెంబరు 22 (ప్రభాతవార్త) :*



రాయపర్తి మండలం ఊకల్ గ్రామం బాలాజీ తండా గ్రామంలో మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ తండ్రి బానోతు కేవుల నాయక్ అనారోగ్యంతో మరణించగా ఆదివారం పాలకుర్తి కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరాజేందర్‌రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి కేవుల నాయక్‌చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌తోపాటు అతడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండలపార్టీ అధ్యక్షులు ఈదుల కంటి రవీందర్‌రెడ్డి, కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, విజయ్‌పాల్‌రెడ్డి, గ్రామపార్టీ అధ్యక్షులు బానోతు హనుమా, మండల ముఖ్య నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ప్రెస్‌క్లబ్ నూతన మండల కమిటీ ఎన్నిక

*తరిగొప్పుల, సెప్టెంబరు 22 (ప్రభాతవార్త) :*





మండల ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నిక ఆదివారం గౌరవ అధ్యక్షులు బానోతు అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలో వర్కింగ్, అక్రిడేటివ్ జర్నలిస్టులు 11మంది ఉండగా అందులో 8మంది వర్కింగ్ జర్నలిస్టులు బరిలో ఉన్న వారికి మద్దతు తెలిపారు. మెజార్టీ సభ్యుల మద్దతు మేరకు ప్రెస్‌క్లబ్ కమిటీ నూతన మండల అధ్యక్షుడుగా బైరి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా సొంటెక్క కుమార్, ఉపాధ్యక్షుడుగా తాటి శ్రీనివాస్, కోశాధికారిగా మూల మహేష్, సలహాదారుడుగా మడికొండ తిరుమలేష్, సహాయ కార్యదర్శిగా నాగపురి కిషన్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# ప్రజాసమస్యల పరిష్కారంలో విఫలం..!

## యాప్ రిపోర్టులకే పరిమితమైన పంచాయతీకార్యదర్శి ఉద్యోగం..!!

*రఘునాథపల్లి, సెప్టెంబరు 22 (ప్రభాతవార్త) :*

ప్రస్తుత గ్రామపంచాయతీలలో ప్రజాసమస్యలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తున్న పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడంలో విఫలం చెందుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రతీరోజు గ్రామపంచాయతీలో ప్రజలకు అందుబాటులో ఉన్నప్పటికీ ఎంతసేపు వివిధ రకాలైన మొబైల్ యాప్‌లు, అధికారులు అడిగే వివిధ రకాల రిపోర్టులకు సమాధానాలను ఇచ్చేసరికి రోజంతా గడుస్తుంది. ఏదైన సమస్యతో గ్రామపంచాయతీకి వెళ్లినప్పుడు ఎప్పుడుచూసినా మొబైల్‌లో తలమునకలై ఏదో ఒక యాప్ లేదా ఏదో రిపోర్టు తయారుచేస్తూ పంపిస్తూ చాలా బిజీగా కనపడుతున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే అధికారులు చాలా తొందరగా పంపించమని రిపోర్టులు అడుగుతున్నారని చెబుతున్నారు. మండలస్థాయిలో అధికారులు, జిల్లాస్థాయిలో అధికారులు అంటూ బేదం లేకుండా ఎప్పటికప్పుడు వారు అడిగే రిపోర్టులను అందించేసరికి రోజు మొత్తం గడుస్తుందని, చిన్న పనికోసం గ్రామపంచాయతీకి వెళ్లినా గ్రామ కార్యదర్శి అందుబాటులో ఉన్నప్పటికీ ఏదో ఒక పనిలో పూర్తిగా నిమగ్నమై ఉండడం కనబడుతుంది. ప్రజలకు సేవ అందించే విలువైన కాలాన్ని యాప్‌ల పేరుతోరిపోర్టుల పేరుతో వృధా పరుస్తున్నారు. ఎంతసేపు యాప్‌లో అధికారులు పంపించే రిపోర్టులకు సమాధానాలతోనే రోజుమొత్తం గడిపేస్తు ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలం చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి యాప్‌లను రిపోర్టుల ఒత్తిడి తగ్గించి ప్రజాసమస్యలను పరిష్కరించడంలో గ్రామపంచాయతీ కార్యదర్శులకు తగిన సమయాన్ని ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

# చుక్కా రామయ్య ఫౌండేషన్ ద్వారా ఆర్థికసాయం

*పాలకుర్తి, సెప్టెంబరు 22 (ప్రభాతవార్త) :*

పాలకుర్తి మండలకేంద్రం మల్లంపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్ట్ జిలకర శ్రీనివాస్ ఇటీవల మరణించగా ఆయన కుటుంబానికి 25కేజీల బియ్యంను డాక్టర్ చుక్కా రామయ్య ఫౌండేషన్ తరపున గూడూరు మాజీ సర్పంచ్ మాచర్ల పుల్లయ్య అందించగా బాధిత కుటుంబానికి కవి, రచయిత డాక్టర్ జిలకర వెంకన్న అందచేశారు. కార్యక్రమంలో జిలకర కృష్ణాకర్, సంఘ సేవకులు ఎల్లబోయిన నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు అండాగా ఉంటాం..

## ఇల్లందు ఎమ్మెల్యే కోరం



**టేకులపల్లి, ప్రభాతవార్త, సెప్టెంబర్ 22:**
సింగరేణి కార్మికులకు 33శాతం లాభాల్లో వాటా తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడం సంతోషకరమని , సింగరేణి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అండాగా ఉంటుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. కోయగూడెం ఉపరితగని ఆవరణలో ఆదివారం జరిగిన ఐఎన్‌టీయూసీ ఫిట్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. సింగరేణిలో అనేక సంవత్సరాలుగా కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్న ఎవరు గుర్తించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజాపాలన భాగంగా కోల్‌బెల్ట్ ఎమ్మెల్యేలతో పాటు కాంగ్రెస్ అనుబంధ యూనియన్ ఐఎన్‌టీయూనియన్ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ కోరిక మేరకు కాంట్రాక్ట్ కార్మికులకు 25వేల మందికి 5వేల చొప్పున ప్రభుత్వం ప్రకటించదని అన్నారు. ఇల్లందు ఏరియాలో పుసపల్లి మైన్ క్లియరెన్స్ కూడా రాష్ట్ర మంత్రులు భట్టి విక్రమార్క, సింగరేణి చైర్మన్ బలరాం కేంద్ర మినిస్టర్లను కలవడంతో ఈ నెల 23వ తారీఖు వరకు పూసపల్లి మైన్‌కు క్లియరెన్స్ కూడా రాబోతుందన్నారు. 250 గజాలలో సొంత ఇంటి కల గురించి ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, నిరంతరం సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో పలుమార్లు చర్చించి తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా ఆరు జిల్లాలలో కలెక్టర్లకు సింగరేణి కార్మికులకు 250 గజాల ఇంటి స్థలం గురించి కలెక్టర్లకు సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో లెటర్ పంపించారని అన్నారు. ఈ సమావేశంలో ఇల్లందు నియోజకవర్గ నాయకులు కోరం సురేందర్, ఐఎన్‌టీయూసీ ఫిట్ సెక్రటరీ రాకం అశోక్, ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ జె వెంకటేశ్వర్లు, డిప్యూటి జనరల్ సెక్రటరీ మహబూబ్, ఇల్లందు ఏరియా బ్రాంచ్ సెక్రటరీ భూక్య నాగేశ్వరరావు, ఐఎఫ్‌టీయూ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కంకిపాటి రామారావు, కేటీసీ అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ రాములు, బాసు, జేకే ఓసీ ఫిట్ సెక్రటరీ నవీన్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ బాబురావు, వర్కమెన్ ఇన్స్పెక్టర్ మైనింగ్ మేకల శంకర్, సత్యనారయణ, కాంగ్రెస్ నాయకులు మంగీలాల్, రెడ్యానాయక్, పోషాలు, పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

**-సిఐటియు జిల్లా కార్యదర్శి దుండి వీరన్న**



**మరిపెడ, సెప్టెంబర్22, ప్రభాతవార్త:**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను కార్మికులు తిప్పికొట్టాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు దుండి వీరన్న పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని గాలివారిగూడెంలో జరిగిన బిసి డబ్ల్యూఎఫ్, సిఐటియు జనరల్ సమావేశంలో వారు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం ప్రతి మండలంలో వెల్ఫేర్‌బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. కార్మికుల సంక్షేమం కోసం వెచ్చించిన నిధులను కేంద్ర ప్రభుత్వం దారిమళ్లించిందని ఆరోపించారు. సివిల్ సప్లై కార్మికులకు ఆయుష్మాన్ భారత్ హెల్త్ చెకప్ పేరుతో కోట్ల రూపాయలు ఖర్చుచేసిందని తెలిపారు. ఇశ్రం కార్డులను ప్రవేశపెట్టి కార్మికులను గందరగోళానికి గురిచేస్తున్నారన్నారు. కార్మికుల హక్కులను రక్షించుకోవడం కోసం కార్మికలోకం పోరాటంలోకి రావాలని కోరారు. ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా ఈ నెల 23న తలపెట్టిన ఛలో హైద్రాబాద్‌కు కార్మికులు పెద్దసంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు జిన్న లచ్చయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ్ర ఉప్పలయ్య, మండల కార్యదర్శి యాదగిరి, ముత్తయ్య, శ్రీనివాస్, పాపయ్య, రామయ్య, వెంకన్న, చంద్రశేకర్, భద్రయ్య, రమేష్, మహేష్, శ్రీను, ఉప్పలయ్య, వెంకన్న, నర్సయ్య, హుస్సేన్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు



**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, సెప్టెంబర్22, ప్రభాతవార్త:**
మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా పట్టణంలోని కంకరబోర్డ్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహిస్తూ ఎన్‌జీవోస్ కాలనీ నూరు మజీద్ నుండి నందమూరి నగర్, నెహ్రూసెంటర్ మీదుగా ఫిష్ మార్కెట్ నుండి ఈద్గా బజారు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి ఆర్‌ఎంవో డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ వరుణ్ కౌశిక్, ఎల్‌ఐసి నయీం, నజీర్, ఇమ్రాన్, అఫ్జల్, ఫరీద్, కంకరబోర్డ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## సిఎంసి స్థల వివాదంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షునికి సంబందం లేదు

**-కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి**



**బయ్యారం, సెప్టెంబర్22, ప్రభాతవార్త:**
బయ్యారం మండలకేంద్రంలో సిఎంసి స్థల వివాదంలో మండల అఖిలపక్ష కమిటీ నుండి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్‌రెడ్డి తప్పుకుంటున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎంసి స్థల వివాదం అధికారులు చూసుకుంటారని పార్టీపై తప్పుడు సంకేతాలు పోతున్న విషయాన్ని ఆలస్యంగా గ్రహించి వివాద రహితునిగా పక్కకు ఉంటున్నట్లు తెలిపారు. కొంతమంది పార్టీ పరువును బజారుకు ఈడుస్తు పార్టీని నవ్వులపాలు చేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎంసి స్థల వివాదంలో తలదూర్చడం నేరంగా భావిస్తున్నట్లు తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గమనించాలని కోరారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## క్రీడాకారులు కోల్ ఇండియా స్థాయిల రాణించాలి



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**
సింగరేణి స్థాయిలో జరుగుతున్న క్రీడాపోటీల్లో పాల్గొనే క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలని ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ అన్నారు. ఆదివారం వర్క్ పీపుల్స్ అండ్‌గేమ్స్ ఆధ్వర్యంలో డిపార్ట్‌మెంట్ క్రికెట్ పోటీలను ప్రారంభించారు. పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని అన్నారు. రీజినల్, కంపెనీలెవల్, కోలన ఇండియాలో రాణించి సింగరేణి సంస్థకు మంచి పేరు తేవాలని అన్నారు. ఈ పోటీల్లో కేవోసీ, జీఎం ఆఫీస్ టీమ్‌లలో క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం బొల్లం వెంకటేశ్వర్లు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, ఎస్ఈ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 30చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 30వ తేదీన నిర్వహించతలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఇఫ్టూ సంఘాల నాయకులు కొండపల్లి శ్రీనివాస్, ఆదెర్ల అంజయ్య పిలపునిచ్చారు. ఆదివారం స్థానిక సీఎహచ్‌పీ వద్ద రైల్వే కాంట్రాక్టు కార్మికులు చలో హైదరాబాద్ ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఔట్‌సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కనీస వేతనం రూ. 26వేలకు పెంచాలని, లాభాల్లో బోనస్ పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయి. మహేందర్, లక్ష్మణ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి పర్యటనను జయప్రదం చేయండి

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
నేడు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పర్యటనను జయప్రదం చేయాలని మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు పార్టీ శ్రేణులను, కార్యకర్తలను, ప్రజాప్రతిథులను, ప్రజలను కోరారు. సోమవారం మండలంతో పాటు పట్టణంలోని మకుందాపురం, మెడికుంట, ఇల్లెందులపాడు, బుగ్గవాగు, బొజ్జాయిగూడెంలలో పలుఅభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఉదయం 8గంటలకు పర్యటన ప్రారంభం కానుందని తెలిపారు. పర్యటన అనంతరం నియోజకవర్గ స్థాయి రివ్యూ సమావేశం ఉదయం 11.30 ప్రారంభమవుతుందని అన్నారు.




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## ఏచూరి' మరణం దేశరాజకీయాలకు తీరని లోటు
## -'సంస్మరణ' సభలో నాయకులు




మధిర, సెప్టెంబర్22(ప్రభాతవార్త)

విద్యార్థిదశనుండి పార్టీ అత్యున్నత పదవిని చేపట్టినా సిద్ధాంతానికి కట్టుబడి పేదవర్గాలపక్షాన పోరాడిన నాయకుడు సీతారాం ఏచూరి అని ఆయన లేని లోటు ప్రజాస్వామ్యదేశమైన మనదేశ రాజకీయాలకు తీరనిదని నాయకులు నివాలులర్పించారు. ఆదివారం మధిర పట్టణంలోని టివిఎం ఉన్నతపాఠశాలలో స్వర్గీయ ఏచూరి సంస్మరణసభను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నానాగేశ్వరరావు, మాజీ జడ్పీఛైర్మన్ లింగాల కమల్‌రాజ్, తెదేపా రాష్ట్రఉపాధ్యక్షుడు డా.వాసిరెడ్డిరామనాథం, సిపిఐ జిల్లా నాయకుడు బెజవాడరవిబాబు, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు సూరంశెట్టికిశోర్, విశ్రాంత ఎంపిడివో మాధవరపునాగేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ స్నేహం, సమానత్వం, సహజత్వం, అభ్యుదయం, ఆచరణల వంటి అంశాలతో మిళితమైన మార్క్సిస్టు సిద్ధాంతాన్ని తన జీవనయాత్రలో అనుసరించి మార్గం చూపిన నాయకుడు సీతారం ఏచూరి అన్నారు. ప్రజాస్వామ్యస్ఫూర్తిని అనుసరిస్తూ ప్రజాస్వామ్యపరిరక్షణకు మిత్రపక్షంగా ఉన్న కాంగ్రెస్‌పార్టీప్రభుత్వ విధానాలను కూడా విభేదించిన ప్రజాప్రతినిధి ఏచూరి అన్నారు. పేదవర్గాలకు ప్రభుత్వ పథకాలు, ఫలాలు అందాలన్న ఆకాంక్ష కలిగి ఆదిశగా పోరాటాలను కొనసాగించి ప్రభుత్వాల విధానాలను మార్చేందుకు దోహదపడ్డారన్నారు. నిధారంబరమైన జీవితాన్ని గడిపిన ఆయన చివరకు తన దేహాన్ని కూడా వైద్యపరిశోధనలకు ఇవ్వడం గర్వించదగినదన్నారు. ఆయన మరణం కమ్యూనిష్టు ఉద్యమాలకే కాదని దేశరాజకీయాలకు తీరనిలోటని అన్నారు. సభకు హాజరైన వారు ఏచూరి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో నాయకులు శీలంనర్సింహారావు, మందాసైదులు, తెల్లప్రోలురాధాకృష్ణ, పాపినేనిరామనర్సయ్య, దిరిశాలజగన్మోహన్‌రావు, విల్సన్, మధు, ఉద్యోగ, ఉపాధ్యాయసంఘాలకు, సిపిఎంపార్టీ అనుబంధసంఘాలకు చెందిన నాయకులు, సానుభూతిపరులు హాజరయ్యారు.

## తెలంగాణ ఉద్యమ కెరటం జిట్టా : చింతల



బీబీనగర్, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త)

తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన ఉద్యమ కెరటం జిట్టా బాలక్రిష్ణారెడ్డి అని బిఆర్ఎస్ మండల నాయకులు చింతల లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని వెంకిర్యాల గ్రామంలో ఆదివారం జిట్టా అభిమానులు శ్రేయోభిలాషులు సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం కోసం జిట్టా బాలక్రిష్ణారెడ్డి తన సర్వస్వాన్ని ధారబోశారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాచమల్ల శ్రీనివాసులు, జాన మల్లేశం, కడెం సాయిలు, సోమారం శంకర్, చింతల శ్రీనివాస్‌రెడ్డి, పాశం శంకర్‌రెడ్డి, మద్దూరి జంగయ్య, చిరంజీవి తదితరులున్నారు.

## మతిస్థిమితం లేని యువకుడు అదృశ్యం

గూడూరు, సెప్టెంబర్ 22, (ప్రభాతవార్త)

మతి స్థిమితం సరిగా లేని మండలంలోని రాములుతండాకు చెందిన నూనావత్ నరేష్ (28) అనే యువకుడు ఈనెల 17 రాత్రి ఇంటి నుండి అదృశ్యమైనట్లు గూడూరు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. ఆరోజు రాత్రి ఇంట్లో నుండి వెళ్లిపోయిన నరేష్ ఎంతకు తిరిగిరాకపోవడంతో ఆయన ఆచూకి కోసం విఫలయత్నం చేసినట్లు నరేష్ తండ్రి స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు, నరేష్ ఇంట్లో నుండి వెళ్లినప్పుడు నలుపు రంగు ప్యాంటు, ఊదారంగు టీ షర్ట్ ధరించి ఉన్నాడని, ఆచూకి తెలిసిన వారు పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలి.

## ఘనంగా మహ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు

మహబూబాబాద్ సెప్టెంబర్22,(ప్రభాతవార్త):



మిలాదున్నబి మహ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా ముస్లింల ఆధ్వర్యంలో ఆదివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహిస్తూ ఎన్‌జీవోస్ కాలనీ నూరు మజీద్ నుండి నందమూరి నగర్, నెహ్రూసెంటర్ మీదుగా ఫిష్ మార్కెట్ నుండి ఈద్గా బజారు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.డి అరుణ్, ఆసిఫ్, అన్వర్, అమాన్, సహీద్ మౌలానా, ఖలీల్, అసద్, ఖాజాపాషా, రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌ఫర్ ఇండియా కంపెనీ వరద బాధితులకు సాయం

### -ప్రముఖ వ్యాపార వేత్త చిందిరాల జ్ఞానేశ్వర్

మహబూబాబాద్, సెప్టెంబర్22,(ప్రభాతవార్త):




ఇటీవల కురిసిన అకాల వర్షానికి నష్టపోయిన బాధితులకు ప్రముఖ వ్యాపారవేత్త చిందిరాల జ్ఞానేశ్వర్ ఇన్‌ఫర్ ఇండియా కంపెనీ హైదరాబాద్ వారి సహకారంతో సుమారు 2లక్షల విలువైన నిత్యవసర సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో కంపెనీ బృందం మహబూబాబాద్‌కు చేరుకొని నష్టాన్ని అంచనా వేశారు. ఈ మేరకు ఆదివారం పట్టణంలోని సిపిఐ కాలనీ, కురవి గేట్ అండర్ బ్రిడ్జి, జిల్లాలోని రావిరాల గ్రామంలో నిత్యవసర సరుకులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇలాంటి విపత్తు రావడం చాలా బాధాకరం అని మా వంతు సాయంగా 2లక్షల విలువైన నిత్యవసర సామాగ్రిని బాధితులకు అందజేశామన్నారు. ఆస్తి నష్టం జరిగినా ప్రాణనష్టం జరుగకపోవడంతో ఊపిరిపీల్చుకున్నామన్నారు. గత 50యేండ్ల కిందట విపత్తు వచ్చిందని మరల ఇప్పుడు విపత్తు సంభవించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు పొనకం ప్రవీణ్, రేపల నాగేంద్ర, విజయ్, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తిమృతి

మరిపెడ, సెప్టెంబర్22,(ప్రభాతవార్త):

ఆగి ఉన్న లారీని మరో లారీ ఢీకొన్న ఘటనలో ఒక వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని ఎల్లంపేట స్టేజి వద్ద ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్రకు చెందిన లారీ ఖమ్మం నుండి వరంగల్ వెళ్తుండగా మండలంలో ఎల్లంపేట స్టేజి వద్ద రోడ్డు ప్రక్కకు లారీ ఆపి సేద తీరుతున్న క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్‌టిఆర్ జిల్లా కంచికచర్ల మండల కేంద్రానికి చెందిన లారీ డ్రైవర్ రాంబాబు నిద్రిస్తూ లారీని క్లీనర్‌కు అప్పగించగా క్లీనర్ నడుపుతూ నిద్రమత్తులో ఆగిఉన్న లారీని ఢీకొట్టాడు. దీంతో పక్కనే నిద్రిస్తున్న లారీ డ్రైవర్ రాంబాబు(37)అక్కడికక్కడే మృతిచెందాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న మరిపెడ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మృత్యుతో పోరాడి తనువు చాలించిన జూనియర్ లైన్మెన్

అడ్డగూడూరు (ప్రభాతవార్త):

ఉద్యోగంలో చేరిన కొద్ది రోజులకే విధి వక్రీకరించి రోడ్డు ప్రమాదానికి గురై కోమాలోకి వెళ్లి 8 మాసాలుగా మృత్యువుతో పోరాడి తనువు చాలించిన సంఘటన ఆదివారం చిర్రగూడూరు గ్రామంలో చోటుచేసుకుంది... ఎస్‌కె.మొసిన్‌పాషా(25) విద్యుత్ శాఖలో జూనియర్ లైన్మెన్‌గా ఉద్యోగంలో చేరిన రెండు నెలలు గడవకముందే ఆత్మకూరు వద్ద రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స కొరకు హైదరాబాద్‌కు తరలించారు. అప్పటికే మోసిన్ పాషా కోమాలకు వెళ్లాడు.

## క్షత్రియ సేవా బుద్ధం కమిటి కార్యదర్శిగా సోమరాజు ఎన్నిక

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త):



క్షత్రియ సేవా సంఘం బుద్ధం కమిటి కార్యదర్శిగా అశ్వారావుపేట పట్టణానికి చెందిన కునాదరాజు సోమరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శ్రీశైలంలోని శ్రీ అల్లూరి సీతారామరాజు నిలయం క్షత్రియ అన్నదాన సత్రమునందు ఆదివారం సేవా సంఘం బుద్ధం వారి మేనేజింగ్ కమిటి ఆధ్వర్యంలో క్షత్రియ సేవా సంఘ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలో గత 23 సంవత్సరాలుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్షత్రియ సేవా సమితి జనరల్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న సోమరాజును క్షత్రియ సేవా సంఘం బుద్ధాం కమిటిలో కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమితి ద్వారా శ్రీశైలం, భద్రాచలం, కాశి, శిరిడి పుణ్యక్షేత్రాలలో కల్యాణ మండపములు, నిత్య అన్నదాన సత్రములు నడపబడుచున్నారు. ఇప్పుడు తిరుపతిలో కొత్తగా సత్ర నిర్మాణ పనులు కూడా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా సోమరాజు మాట్లాడుతూ క్షత్రియ సేవా సమితికి నేను చేసిన సేవలను గుర్తించి ఏకగ్రీవంగా నాకు ఈ పదవి అందించినందుకు గాను ఉభయ తెలుగు రాష్ట్రాల క్షత్రియ సేవా సంఘ సభ్యులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే



హాలియా, (ప్రభాతవార్త). సెప్టెంబర్ 22:

అనుముల మండలం ముక్కామాల గ్రామానికి చెందిన గోనే శ్రీపతిరావు గుండెపోటుతో మృతి చెందడంతో పార్థివ దేహానికి ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, సాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోనే శ్రీనివాస్‌రావు, తాజా మాజీ సర్పంచ్ ముఖ్య సలహాదారులు గోనే నరేందర్‌రావు, కిలారి కృష్ణయ్య, కిలారి జానయ్య, కిలారి వెంకటేశ్వర్లు, గోన స్వామిరావు, గోన వెంగల్‌రావు, సీబ గోన సురేష్, గోన ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు

హాలియా, (ప్రభాతవార్త). సెప్టెంబర్ 22:

అనుముల మండలం హజారిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తండ్రి చింతరెడ్డి వెంకటరెడ్డి దశదిన కర్మకు అనుముల మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుందూరు వెంకటరెడ్డి, కాకునూరి నారాయణగౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్, ఉన్నారు.

# అధ్యయనం ఆచరణకు దిక్సూచి ఏచూరి

## ఏచూరి మరణం భారత రాజకీయాలకే తీరని లోటు



వైరా, సెప్టెంబర్22,(ప్రభాతవార్త): అధ్యయనం ఆచరణకు దిక్సూచిగా సీతారాం ఏచూరి జీవితం భావితరాలకు మార్గదర్శకం అని వైరా స్టడీ సర్కిల్ వ్యవస్థాపక సభ్యులు పారుపల్లి చంద్రశేఖర్‌బాబు, స్టడీ సర్కిల్ కన్వీనర్ బొంతు సమత అన్నారు. ఆదివారం బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో వైరా స్టడీ సర్కిల్ సభ్యులు సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్,సమత మాట్లాడుతూ విద్యార్థిగా జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన ఏచూరి మరణం వరకు అధ్యయనంలో అగ్రశ్రేణి విద్యార్థిగా నిలిచిన యోధుడు అని అన్నారు. అధ్యయనం ఆచరణ మేలవిపు గొప్ప మేధావిగా ఏచూరిని నిలిపింది అన్నారు. ఎమర్జెన్సీ సమయంలో ఇందిరాగాంధికి సైతం భయపడని వ్యక్తి ఏచూరి అని అన్నారు. పేదలు, ప్రజాస్వామిక వాదులకు ప్రభుత్వ విధానాలు ఉపయోగపడాలని, నిరంతరం పాటుపడిన వ్యక్తి అని చెప్పారు. ఎస్ఎఫ్ఐ నుంచి సిపిఐ(ఎం) ప్రధాన కార్యదర్శిగా దశాబ్దాలపాటు ఆయన ప్రజల కోసమే పనిచేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు, పారుపల్లి కృష్ణారావు, నారికొండ అమరేంద్ర, వడ్లమూడి మధు పాల్గొన్నారు.

# పోరాటాలతోనే ప్రజా సమస్యల పరిష్కారం






కారేపల్లి, సెప్టెంబర్ 22,, (ప్రభాతవార్త ): ప్రజా సమస్యలు పరిష్కారానికి పోరాటాలు చరణ్యమని సీపీఐ ఎ జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరావు మండల కార్యదర్శి కే నరేంద్రలు ఉన్నారు. ఆదివారం కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి 1,2 సిపిఐ ఎం గ్రామ శాఖ మహాసభలు జరిగాయి. ఈ మహాసభలలో నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యలు పట్టని బూర్జువా పార్టీలు అధికారం కోసం ప్రజల మధ్య విభజన సృష్టిస్తాయని విమర్శించారు. ప్రజల అప్రమత్తంగా ఉండి ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసే వారికి మద్దతు పలకాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలంతో తగిన మూల్యం చెల్లించుకుందని, అదే దిశలో కాంగ్రెస్ ప్రభుత్వం నడవ వద్దని హితవు పలికారు. సింగరేణి ప్రభావిత గ్రామాలైన ఉసిరికాయలపల్లి భాగ్యనగర్ తండా పోలంపల్లి లకు నిరంతరం మౌలిక వసతులు కల్పన, అభివృద్ధ పనులను సింగరేణి కాలరీస్ సంస్థ చేపట్టాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు మహాసభలో ప్రారంభ సూచికంగా సిపిఎం పతాకాన్ని సీనియర్ నాయకుల ఆవిష్కరించారు. అనంతరం ఉసిరికాయలపల్లి శాఖ 1 కార్యదర్శిగా తేజావత్ చందర్, శాఖ 2 కార్యదర్శిగా దాసరి సైదులు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భానోత్ బన్సీలాల్, నాయకులు దాసరి మల్లయ్య, పోతురాజు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించాలి...



కొణిజర్ల, సెప్టెంబర్ 22,, (ప్రభాతవార్త ): ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. సీపీఎం లక్ష్మీపురం గ్రామ శాఖ మహాసభ ధరావత్ సంధ్యా నాయక్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఇట్టి మహాసభ సూచికంగా పార్టీ పతాకాన్ని జట్ల వెంకటేశ్వరరావు ఆవిష్కరించగా అమరవీరులు సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ మహాసభలో ముఖ్య అతిథులుగా భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ పాల్గొని మాట్లాడుతూ.... సీపీఎం పోరాటాల ఫలితంగా ఈ ప్రాంతం భూ సమస్యలు చాలా వరకు పరిష్కారం చేశామని, పేదలకు ఇల్లు ఇండ్ల స్థలాలు సాధించామని, మిగిలి ఉన్న సమస్యల పరిష్కారానికి భవిష్యత్తులో ఎర్రజెండా నాయకత్వంలో పోరాటాలు ఉధృతం చేస్తామని వారు తెలిపారు. ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు కొరకు సీపీఎం నాయకత్వాన జరిగే పోరాటాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం నూతన శాఖ కార్యదర్శిగా కావూరి సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు చింతలపల్లి ప్రసాద్, బానోతు హరిచంద్, జట్ల రవికుమార్, జట్ల ఆనందరావు, గ్రామ నాయకులు గోంగూర కనకయ్య, చింతపల్లి మోసయ్య, ఎస్‌కె సైదా, ఎస్‌కె షరీఫ్, కొచ్చర్ల బిక్షం, పంచాక్షరి, రామయ్య, కావూరి నాగమణి, చింతపల్లి నాగమణి, జూపూడి స్వప్న, గుగులోత్ కుమారి, బానోత్ శ్రీనివాసరావు, సంగేపు శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి గౌసుద్దీన్ ఆపన్న హస్తం



కారేపల్లి, సెప్టెంబర్ 22,, (ప్రభాతవార్త ): బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ గౌసుద్దీన్ మాట్లాడుతూ రాత్రి కురిసిన వర్షానికి కొంతమంది పేదవారి ఇల్లు కూలిపోయాయి అని వారిని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి ఇందిరమ్మ ఇల్లు తక్షణమే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. నిన్న రాత్రి కురుస్తున్న భారీ వర్షాల వల్ల కారేపల్లి పంచాయతీ పెద్దమ్మ గడ్డ దిండి సీత రాములు ఇల్లు కూలిలిపోయింది. దాంతో ఆ కుటుంబం నిరాశ్రయులయ్యారు. ఈ విషయం తెలుసుకున్న బి ఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ బాధితులకు అండగా నేనున్నానంటూ ఆదివారం నాడు వారి వద్దకు వెళ్లి, 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఆపద సమయంలో తమను ఆదుకున్న జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ మానవత్వం పరిమళించిన మంచి మనసు కు ఆ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖలీలుల్లా ఖాన్ చ అబ్బుల్వాయిబ్ సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సాగర్‌లో పర్యాటకుల సందడి

నాగార్జునసాగర్ 22 (ప్రభాతవార్త ఆదివారం నాడు నాగార్జునసాగర్‌లో పర్యాటకుల సందడి నెలకొంది. సెలవు దినం కావడంతో నాగార్జునసాగర్‌కు అధిక సంఖ్యలో సందర్శకులు వచ్చారు. ఈ సందర్భంగా సాగర్‌లోని పర్యాటక ప్రాంతాలైన బుద్ధవనం, విజయ విహార్, లాంచ్ స్టేషన్, నాగార్జునసాగర్ డ్యాం దిగువ భాగాన అధిక సంఖ్యలో పర్యాటకులు సందడి చేశారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## నిరుపేద విద్యార్థినికి రూ.10వేలు ఆర్థిక సాయం




వైరా, సెప్టెంబర్22,(ప్రభాతవార్త): వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థినికి పై చదువుల నిమిత్తం వైరాకు చెందిన గద్వాల రత్నమాలకు రూ.10వేలను ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చేతుల మీదుగా ఎంకె టవర్స్ నందు ఆదివారం లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వరనయంలో క్లబ్ నుండి అందించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ ఆర్థిక స్తోమత లేక చదువుకోవాలని ఆకాంక్షతో ఉన్న విద్యార్థులను నిరుపేదలను ఆదుకోవడంలో లయన్స్‌క్లబ్ ఎల్లవేళలా ఆదుకుంటుందని తెలిపారు. ఇచ్చిన సహాయాన్ని సద్వినియోగం చేసుకొని చదువుకోవాలని గద్వాల రత్నమాలకు సభ్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి మరికంటి రాంగోపాల్‌దాస్, జీఎస్టీ ఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్‌రావు, జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రటరి లగడపాటి ప్రభాకర్‌రావు, లయన్స్‌క్లబ్ సభ్యులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, చింతోజు నాగేశ్వరరావు, గజ్జల కృష్ణమూర్తి, చెరుకూరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వాగులో కొట్టుకుపోయి వ్యక్తి మృతి



కారేపలి, సెప్టెంబర్ 22, (ప్రభాతవార్త ): బుగ్గ వాగులో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం రొట్టమాకురేవు సమీపంలో ఆదివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రొట్టమాకురేవుకు చెందిన తోరం ముత్యాలు 70 ఆదివారం గేదెలు తోలుకొని గ్రామ సమీపంలోని బుగ్గవాగు వద్దకు వెళ్లాడు గేదెలను వాగులో నుంచి బయటకు రప్పించే ప్రయత్నంలో ముత్యాలు కాలుజారి వాగులో పడిపోయాడు. శనివారం రాత్రి కురిసిన వర్షానికి బుగ్గవాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ఆ ప్రవాహంలో ముత్యాలు కొట్టుకుపోయాడు. దీనిని గమనించిన చుట్టుపక్కల వారు గ్రామస్తులకు చెప్పి బుగ్గవాగులో వెతికారు. దాంతో కొంత సమయానికి ముత్యాలు శవమైతేలాడు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేశారు. మృతుని భార్య గతంలో చనిపోగా ప్రస్తుతం ఇద్దరు కుమారైలు, ఒక కుమారుడు ఉన్నారు.

## రక్తదాతలకు ఇన్సూరెన్స్ సదుపాయం

నల్లగొండ, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రక్తదానానికి యువతను ప్రోత్సహించేందుకు రక్తదాన పరంగా వెనకంజలో ఉన్న ప్రాంతాలలో రక్తదాన శాతం పెంచేందుకు నెగటివ్ రక్తదాతలకు ఇన్సూరెన్స్ సదుపాయం ఇస్తూ వారిని ఇంకా ప్రోత్సహించేందుకు తెలంగాణ రాష్ట్ర రక్తదాతల యూనియన్ పనిచేస్తుందని మాతృదేవ, పితృదేవ భవ సంస్థ ఆర్గనైజర్ నవీన్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల ఆవరణలో జరిగిన ఉమ్మడి జిల్లా రక్తదాన వాలెంటీర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ నవీన్, షారోజ్, సుదర్శన్ రెడ్డి, ఫౌండేషన్ వేణుగోపాలచారి, ఫౌండేషన్ రాం వంశీ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితుడికి పరామర్శ

కేసముద్రం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



మండలంలోని కోరుకొండపల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ యువకుడు గైరబోయిన నవీన్ ఇటీవల రోడ్డు ప్రమాదంతో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతుండగా మెపా అధ్యక్షుడు పులి దేవేందర్‌తో పాటు పలువురు రాష్ట్ర కమిటీ ప్రతినిధులు పరామర్శించారు. ఈమేరకు ఆదివారం నవీన్‌ను కలిసిన వీరు చికిత్స నిమిత్తం తమ వంతు సాయంగా రూ.5వేలు అందజేసారు. ఈ కార్యక్రమంలో చిరుత వెంకన్న, నేరటి రాజు, దండు చిరంజీవి, పెండ్యాల కృష్ణ, దుండి అశోక్, తోట రమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాయం కోసం చిరువ్యాపారి ఎదురుచూపు

## వర్షాలకు ఉపాధి కోల్పోయిన భాధితుడు

కేసముద్రం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా సంభవించిన వరదలకు తన దుకాణంలోని సరుకులు కొట్టుకుపోయి తీవ్రంగా నష్టపోయిన స్థానిక చిరు వ్యాపారి ఎలుగు వెంకన్న ప్రభుత్వ సాయం కొరకు ఎదురు చూస్తున్నాడు. కేసముద్రం స్టేషన్ లక్ష్మీనగర్ ప్రాంతానికి చెందిన వెంకన్న గత 20 సంవత్సరాలుగా రైల్వే అండర్ బ్రిడ్జి సమీపంలోని ఓ మడిగెలో చిరువ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. దేవుడి పూజా సామాగ్రి, దేవుళ్ల



ఫోటోలతో పాటు ఇతర సామాగ్రిని తన దుకాణంలో విక్రయించేవాడు. కాగా ఇటీవలి భారీ వర్షాలకు సంభవించిన వరదలతో దుకాణం దెబ్బతినగా అందులోని వస్తుసామాగ్రి పూర్తిగా వరదపాలైపోగా వెంకన్న తీవ్రంగా నష్టపోయాడు, దీంతో ఉపాధి కోల్పోయిన వెంకన్న కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉంది. వరద కారణంగా దుకాణం కొట్టుకుపోవడం వల్ల రూ.2 లక్షల నష్టం వాటిల్లినట్లు వెంకన్న విలపిస్తూ తెలిపాడు. తన పరిస్థితిని అధికారులు గుర్తించి తగిన సహకారం చేయాలని, ప్రభుత్వ సహాయం అందేలా చూడాలని వెంకన్న వేడుకుంటున్నాడు.

## ఉద్యోగికి బదిలీలు సహజం



నర్సింహులపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సహజమని జిల్లా దూపదీప నైవేద్యాల అర్చక సంఘం అధ్యక్షులు కృష్ణమాచార్యులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ వేదికల మందిరంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. .మహబాద్ జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ నందనం కవిత ఇటీవల బదిలీల్లో బాగంగా పరకాలకు బదిలీ అయ్యారు, ఈ నేపథ్యంలో జిల్లా జిల్లా దూపదీప నైవేద్యాల అర్చక సంఘం ఆధ్వర్యంలో ఆమేను ఘనంగా సన్మానించి, ఆమే చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి వేణుగోపాల్, శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు నందనాచార్యులు, వివిధ మండలాల అర్చకులు, జూనియర్ అసిస్టెంట్ మార్కు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న బీరవల్లి బ్రదర్స్



కల్లూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

మండల పరిధిలోని యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన తాళ్ళ భూషణం భార్య తిరుపతమ్మ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతిచెదారు. విషయం తెలుసుకున్న యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన పారిశ్రామిక వేత్త బీరవల్లి శ్రీనివాసరావు, కల్లూరు మండల మాజీ ఎంపిపి బీరవల్లి రఘులు భూషణం ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి దశదిన కార్యక్రమానికి రూ. 10 వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తాళ్ళ టివిల్, బీరవల్లి కృష్ణ, వాడపల్లి లాలు, తాళ్ళ చిన్నకోటి, బీరవల్లి మోహన్‌రావు, బీరవల్లి నరసింహారావు, బీరవల్లి బాబు, తాళ్ళ నారాయణ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. భం అయ్యాయి.

## పిసిసి అధ్యక్షుడిని కలిసిన సతీష్‌గౌడ్

గూడూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను మండలానికి చెందిన యూత్‌కాంగ్రెస్ నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. టిపిసిసి అధ్యక్షుడిగా ఇటీవల మహేష్‌కుమార్‌గౌడ్ భాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయనను కలిసిన క్రమంలో శాలువాతో సన్మానించారు. అనంతరం రాష్ట్రమంత్రి తుమ్మల



నాగేశ్వర్‌రావు, భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిలను కూడా అదేరోజు మర్యాదపూర్వకంగా కలిసిన సతీష్‌గౌడ్ వారిని శాలువాలతో సన్మానించారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడానికి పార్టీ యూత్‌నాయకుల కృషి ఎంతో ఉందని, వారికి సముచితస్థానాలు కల్పిస్తామని వారు హామీ ఇచ్చినట్లు సతీష్‌గౌడ్ తెలిపారు. పార్టీ ఆన్‌లైన్ సభ్యత్వ నమోదులో రాష్ట్రస్థాయిలోనే తాను ముందు వరసలో నిలిచిన విషయాన్ని వారు గుర్తు చేసి అభినందించినట్లు తెలిపారు.

## మిత్రుడి జన్మదినం రోజు పండ్లు పంపిణి



గూడూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

ఆరు మాసాల క్రితం విద్యుద్ఘాతానికి గురై అకాల మరణం చెందిన గూడూరు యువకుడు గంప సామితేష్(సాయి) జన్మదినం సందర్భంగా ఆదివారం అతని స్నేహితులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేసారు. అర్థాంతరంగా తమకు దూరమైన స్నేహితుడి జ్ఞాపకాలు స్మరించుకుంటూ అతనికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సాయి సోదరుడితో పాటు పలువురు మిత్రులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన హెచ్ఎంకు వీడ్కోలు

గూడూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో నిర్వహిస్తున్న గిరిజన బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో హెచ్ఎంగా విధులు నిర్వహించి ఇటీవల బదిలీపై వెళ్లిన బండావత్ సాయిబాబాకు ఆ పేయూనిట్ పరిధిలోని ఉపాధ్యాయులు ఆదివారం ఆత్మీయ వీడ్కోలు పలికారు. వట్టెవాగు సృక్క-సారాలమ్మ జాతర ప్రాంగణంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సాయిబాబాను, ఆయనతోపాటు ఆ పేయూనిట్ పరిధిలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను కూడా శాలువాలతో సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు దారం స్వామి, ముయ్యబోయిన వెంకన్న, మోకాళ్ల వెంకన్నలతోపాటు వాలు, సమ్మయ్య, శంకర్, రమేష్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## చిత్రలేఖనంలో ప్రతిభ కనబరచిన యూనివర్శల్ విద్యార్థిని



తల్లాడ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

సెప్టెంబర్ మొదటి వారంలో ఖమ్మంలో జరిగిన జిల్లాస్థాయి చిత్రలేఖన పోటీల్లో స్థానిక యూనివర్సల్ 7వ తరగతి విద్యార్థిని రక్షిత మొదటి బహుమతి సాధించి జిల్లా ఫస్ట్‌గా నిలిచింది. శనివారం రాత్రి హైద్రాబాద్‌లోని చిన్న జీయర్ స్వామి అనుబంధ ప్రజ్ఞా వికాస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో రక్షిత మొదటి స్థానం సాధించి ప్రశంసా పత్రంతో పాటు నగదు బహుమతిని చిన్న జీయర్ స్వామి చేతులు మీదుగా అందుకుంది. ఈ సందర్భంగా రక్షితను పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ టికె. ప్రసన్నన్, డైరెక్టర్ మేరీసోఫియా, ఇంచార్జి ప్రిన్సిపాల్ యాకూబ్, మోహన్, రవి, పీఈటి నాగేశ్వరరావు, రమేష్, అరుణ, మనీషా, నాగమణి, భద్రకాళి, రోహిణి, బి.జాన్‌బీ, లావణ్య, మణి, శ్రావణి, ఝాన్సీ, సిరి, రమ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

## వరద బాధితుల సహాయార్థం బియ్యం వితరణ



తల్లాడ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

ఖమ్మం వరద బాధితులకు మండల పరిధిలోని అన్నారుగూడెంకు చెందిన పలువురు దాతలు ముందుకు వచ్చి 14 క్వింటాళ్ళ బియ్యాన్ని వితరణ చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ ఆదేశాల మేరకు గ్రామ అభివృద్ధి కమిటి మాజీ చైర్మన్ మారెళ్ళ మల్లిఖార్జునరావు, ఎంపిటిసి తాళ్ళ జోసెఫ్, సొసైటి డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, మాజీ వార్డు నెంబర్ సూదా నరసింహారావు ఆధ్వర్యంలో బియ్యాన్ని సేకరించి ఆటోలో ఖమ్మం తరలించారు. ఈ కార్యక్రమంలో యల్లంకి వెంకటేశ్వర్‌రావు, మారెళ్ళ కోటేశ్వరరావు, డీలర్ సూదా నాగేశ్వరరావు, తోట నరసయ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజావాణి

కల్లూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

కల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఆరు మండలాలలోని తహశీల్దార్ కార్యాలయాలలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరుగుతుందని ఆర్డిఓ రాజేంద్ర తెలిపారు. కావున ప్రజలు తమ తమ మండలాల్లో గల తహశీల్దార్ కార్యాలయంలో తమ ఫిర్యాదులను అందజేయవచ్చని తెలిపారు. ఉదయం గం. 10.30 నుంచి మధ్యాహ్నం గం. 1.00 వరకు ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని ఆర్డిఓ తెలిపారు.

## అంబులెన్స్‌సేవలు పునఃప్రారంభం

కల్లూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

మరమ్మత్తుల కోసం హైద్రాబాద్‌కు వెళ్లిన అంబులెన్స్ 108 వాహనం మరమ్మత్తుల అనంతరం సేవలందించడానికి తిరిగి కల్లూరు ఆసుపత్రికి చేరింది. గత 20 రోజులుగా అంబులెన్స్ మోరాయించడంతో అంబులెన్స్ సేవలు ఆగిపోయాయి.

## మాజీ ఎమ్మెల్యేకు పరామర్శ

మహబూబాబాద్, సెప్టెంబర్22,ప్రభాతవార్త:



మానుకోట మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌కు పితృవియోగం కలిగింది. విషయం తెలుసుకున్న గిరిజన సామాజిక చైతన్య వేధిక వ్యవస్థాపకులు గుగులోతు కిషన్‌నాయక్, ఎంఎస్‌పి జాతీయ నాయకులు గుగ్గిళ్ళ పీరయ్యలు వారి స్వగ్రామం తొర్రూరు మండలం బాలాజితండాకు వెళ్లి శంకర్‌నాయక్ తండ్రి కెవ్లనాయక్ భౌతికకాయానికి పూలమాల వేసి నివాలులు అర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌ను పరామర్శించి ఓదార్చారు. వారి వెంట ఎం.డి రజియా, పొలెపాక ప్రవీణ్, చెలగొల వెంకన్న, బొడ సుమిత్ర, బిక్షపతి, సైదులు, రమేష్ ఉన్నారు.

## బహిరంగ సభను జయప్రదం చేయాలి

### -రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు వెంకన్న

మరిపెడ, సెప్టెంబర్22,ప్రభాతవార్త:



దీర్ఘకాలింగా ఉన్న రేషన్ డీలర్ల సమస్యల సాధన కోసం తలపెట్టిన బహిరంగ సభను జయప్రదం చేయాలని మరిపెడ మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు అనంతగిరి వెంకన్న డీలర్లకు పిలుపునిచ్చారు. ఆదివారం మున్సిపాలిటి కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహ ఆవరణలో వారు మాట్లాడుతూ ఈ నెల 24న హైద్రాబాద్‌లోని పటాన్ చెరువు లోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్లో జరిగే భారీ బహిరంగ సభకు డీలర్లు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. రేషన్ డీలర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కనీస గౌరవ వేతనం రూ.5వేలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా క్వింటాకు రూ.300 కమిషన్ ఇవ్వాలని లేనియెడల సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఐక్యతతోనే తమ హక్కులు సాదించుకోవాలన్నారు. వారి వెంట మండల రేషన్‌డీలర్లు పాల్గొన్నారు.

## నేర రహిత మండలంగా తీర్చిదిద్దాలి

### -మరిపెడ సిఐ రాజ్‌కుమార్‌గౌడ్

మరిపెడ, సెప్టెంబర్22,ప్రభాతవార్త:



మరిపెడ మండలానిన నెరరహిత మండలంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని మరిపెడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సట్ల రాజ్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఆదివారం మున్సిపాలిటి కేంద్రంలోని సిఐ కార్యాలయంలో వారు మాట్లాడుతూ నమ్మదగిన సమాచారం మేరకు అక్రమంగా ఎండు గంజాయిని మహబూబాబాద్ నుండి మరిపెడకు తరలిస్తున్న నునావత్ ప్రవీణ్, వాంకుడోతు యశ్వంత్ సాయి అనే ఇద్దరు వ్యక్తులను మరిపెడ ఎస్సై సంతోష్ పురుషోత్తమాయగూడెం వద్ద వారిని అదుపులోకి తీసుకొని 3కేజిల గంజాయిని స్వాదీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ప్రజలు అక్రమాలకు పాల్పడకుండా సుఖసంతోషాలతో జీవితాలను గడుపాలని, అతి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలన్న ఆశతో అక్రమాలకు పాల్పడి కటకటాల పాలు కావొద్దని తెలిపారు. వారి వెంట ఎస్సైలు సతీష్‌కుమార్, సంతోష్, సిబ్బంది ఉన్నారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న ఎస్సై సంతోష్‌ను సిఐ రాజ్‌కుమార్ అభినందించారు.

## విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యంతో నిండుప్రాణం బలి

గార్ల, సెప్టెంబర్22 ప్రభాతవార్త:

విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా బంగారుభవిష్యత్ ఉన్న ఒనిండుప్రాణం గాలిలో కలిసిపొయిందని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ ఆరోపించారు. మండల కేంద్రంలో ఒరైతు పంటపోలానికి పూమ్యతండా గ్రామానికి చెందిన నితిన్(20) అనే యువకుడు పురుగుల మందు స్ప్రే చేయడానికి వెళ్ళి తెగిపడి ఉన్న విద్యుత్ తీగతగిలి మృతి చెందగా మృతదేహాన్ని ఆయన సందర్శించి మృతుడి కుటుంబసభ్యులను ఓదార్చారు. గతంలో కూడ విద్యుత్ తీగలు తెగి రెండు పాడిగేదేలు మృతి చెందాయని, ఈప్రాంతంలో విద్యుత్ తీగలు తక్కువ ఎత్తులో కిందకు వెలాడుతున్నా సంబందిత అధికారులు సరిచేయకుండా నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. చెతికందిన కొడుకు మృతిచెందడంతో దిక్కుతోచని స్థితిలో నిరుపేద తల్లిదండ్రులు ఉన్నారని, మృతుడి కుటుంబానికి 25లక్షలు ఎక్స్‌గ్రేషియా అందించి కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మృతికి కారణమైన విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## మద్దినేని అనంతరామయ్యకు నివాళ్లు



కామేపల్లి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామానికి చెందిన సీనియర్‌కాంగ్రెస్‌నాయకులు మద్దినేని అనంతరామయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.వారి కుటుంబాన్ని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదివారం పరామర్శించారు.తొలుత అనంతరామయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరామయ్య కుమారుడు నరసింహారావును పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.అనంతరామయ్య మృతి తీరని లోటు అని అన్నారు.ఈ కార్యక్రమంలో నంద్యాల రవీందర్ రెడ్డి, తాళ్లగూడెం మాజీ ఉపసర్పంచ్ పుచ్చకాయల సత్యనారాయణ, నాయకులు నల్లమోతు రవి,రామారావు, నల్లమోతు రంగారావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

కామేపల్లి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:



కామేపల్లి మండల ప్రజలు ఈనెల 28న ఖమ్మం కోర్టులో నిర్వహిస్తున్న నేషనల్ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై బి.సాయికుమార్ ఆదివారం కోరారు.కేసులు ఉన్నట్లైతే వాటిని రాజీ చేసుకునేందుకు లోక్ అదాలత్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.రాజీ చేసుకునే ఇరు వర్గాలు ఈ నెల 27 వరుకు పోలీసు స్టేషన్‌కి హాజరైనట్లయితే వారిని కోర్టులో ప్రవేశపెట్టి ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేయడం జరుగుతుందన్నారు.యాక్సిడెంట్ కేసులు, చిన్న చిన్న కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, చిట్ ఫన్డ్ కేసులు, భూతగాదాలు కు సంబంధించిన కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులను పరిష్కరించుకోవచ్చు అన్నారు.అదేవిధంగా అక్రమ రవాణా ఇసుక, మట్టి, కట్టేలు, మద్యం ఇతరములు, పేకాట కేసులు, లాక్‌డౌన్ కేసులు, ట్రాఫిక్ సంబంధిత కేసులు, కుటుంబ విషయాలపై నమోదైన కేసులు, గుట్కా కేసులు ఈ లోక్ అదాలత్‌లో రాజీ చేసుకుని కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కేసు పరిష్కారం కొరకు ఫిర్యాదుదారుడు, నేరస్తుడు ఇద్దరూ స్టేషను ను సంప్రదించాలని అన్నారు.

## కేంద్ర క్యాబినేట్ ఆమోదం తెలపడం సరైన విధానం కాదు

నల్లగొండ, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:

జమిలీ ఎన్నికల విధానానికి కేంద్ర క్యాబినేట్ ఆమోదం తెలపడ సరైన విధానం కాదు అని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని పానగల్లు ఒకటి, రెండు, మూడు వార్డులలో జరుగుతున్న సీపీఎం శాఖ మహాసభలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2029 నుంచి ఒక దేశం ఒకే ఎన్నిక విధానాన్ని ఎన్‌డీఏ ప్రభుత్వ కేంద్ర క్యాబినేట్‌లో ప్రవేశపెట్టడం ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను రైతు భరోసా, రుణమాఫీ కొంతమంది మాత్రమే రుణమాఫీ చేశారని, మిగిలిన రైతులందరికి కూడా రుణమాఫీ వర్తింపజేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ దేశంలో బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిపి ్ప కొట్టాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సీపీంఎ జల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హాషాం మాట్లాడుతూ ఎర్రజెండా పోరాటాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలంటే ఎర్రజెండా ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. మహాసభల ప్రారంభానికి ముందు ఆ పార్టీ జెండాను సీనియర్ నాయకులు మైల యాదయ ్య ఎగురవేశారు. మహాసభలకు అధ్యక్ష వర్గంగా మైల యాదయ్య ఆకిటి లింగమ్మ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి ఎండీ సలీం, జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, పుచ్చకాయల నర్సిరెడ్డి, తుమ ్మల పద్మ, పట్టణ కార్యదర్శులు కుంభం కృష్ణారెడ్డి, అద్ధంకి నరసింహా, పట్టణ కమిటీ సభ్యులు దండంపల్లి సరోజు,రుద్రాక్ష శేఖర్, రుద్రాక్ష యాదయ్య, దండెంపల్లి దశరథ, రుద్రాక్ష రామచంద్రు, బుజ్జమ్మ, సాగర్ల మల్లయ్య, ఠాకూర్ కవిత, జానయ్య, నర్సింహా, ఉయ్యాల గోపయ్య, లక్ష్మి, గండమల్ల రాములు, పాటల గోపి తదితరులు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కందాళ



నేలకొండపల్లి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:

పైనంపల్లి గ్రామంకు చెందిన కారంగుల రమేష్ కుమారుడు, కుమార్తె సుప్రజ్, ప్రణవిలకు ఆదివారం జరిగిన నూతన వస్త్ర అలంకరణ వేడుకలకు పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కందాళ ఉపేందరరెడ్డి హజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, నేలకొండపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు కోటి సైదారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకుడు మరికంటి రేణుబాబు, మండల బిఆర్ఎస్ నాయకులు నంబూరి సత్యనారాయణ, మారగాని పద్మారావు, ఎస్‌కే.హుస్సేన్, కుక్కల సామేలు, కుక్కల మహేందర్, పెదమర్తి అఖిల్, కుంట్ల వెంకటేశ్వర్లు, మాదాసు ఆదాం, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## భూమి అభివృద్ధి పనుల కొరకు ఎస్సీ రైతులు దరఖాస్తు చేసుకోవాలి

కామేపల్లి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎస్సీ కేటగేరికి సంబంధించిన చిన్న, సన్నకారు రైతులకు వారి వ్యవసాయ భూమి పునరుద్ధరీకరణ ఆధునీకరణ కొరకు సోలార్ ఫెన్సింగ్, భూమి చదను చేసుకొనుట, వ్యవసాయ మోటారు, బిందు సేద్యం, నూతన పంటల సాగు వ్యవసాయంలో ఏర్పాటు చేసుకొనుటకు ఆసక్తి గలరైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని కామేపల్లి మండల వ్యవసాయ అధికారి భూక్య తారా దేవి ఆదివారం కోరారు.ఆసక్తిగల రైతులు భూమి పాసు బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, క్యాస్ట్ సర్టిఫికెట్ జిరాక్స్‌లతో సంబంధిత ఏఈఓ ని సంప్రదించాలని ఆమె అన్నారు.ఈ సదవకాశంను వినియోగించుకోవాలని కోరారు.ఈ మేరకు మండల వ్యాప్తంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రచారం కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## టెండర్లలో గుత్తేదారు చక్రం..!

### - ఆసుపత్రికి ఇంప్లాంట్స్ సరఫరా..!!

ప్రభాతవార్త - నల్లగొండ:

నల్లగొండ జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రిలో రోగులకు సరఫరా చేసి ఇంప్లాంట్స్ సరఫరా చేసే గుత్తేదారు ఎంపికను అక్కడ పనిచేసే సీనియర్ అసిస్టెంట్ స్థాయి అధికారులు తనకు నచ్చిన ఓ గుత్తేదారుకి టెండర్ దక్కేలా అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు సమాచారం. సీనియర్ అసిస్టెంట్ స్థాయి అండతో టెండర్లు వేసే రోజు సదరు గుత్తేదారు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు అధికారలు చాంబర్‌లోనే ఉండి వేరే వాళ్ల వేయకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిసింది. దీనిపై ఆరోజు సీసీ కెమెరాలు పుటేజ్ పరిశీలిస్తే అక్కడ ఏం జరిగింది అనే విషయాలు పూర్తి స్థాయిలో వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ కోణంలో ఉన ్నతస్థాయి అధికారులు పరిశీలన చేయాల్సిన అవసరం ఉంది. టెండర్ల ప్రక్రియలో కేవలం ముగ్గురు మాత్రమే పాల్గొనేలా చేసే అందులో ఆధిపత్యం ఉన్న సదరు వ్యకిత టెండర్ దకి ్కంచుకోవడానికి మార్గం సుగమం చేసుకునేలా కసరత్తు జరిగినట్లు తెలిసింది.

# అట్టహాసంగా సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ ప్రారంభం

కొత్తగూడెం, సెప్టెంబర్ 22 – ప్రభాతవార్త:



సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ కొత్తగూడెంలో 36వ షోరూంకు శుభారంభం జరిగింది. ఈ వార్తను తెలియజేసేందుకు సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వారు ఆనందిస్తున్నారు. సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వారి 36వ షోరూం స్థానికంగా కొత్తగూడెంలోను, ఈ పరిసరాలలోను నివసించే వారి సరికొత్త జీవన శైలికి, వ్యక్తిగత అభిరుచులకు అచ్చంగా సరితూగే షాపింగ్ అవసరాలను వైవిధ్య భరిత వస్త్రాలను సాటిలేని నాణ్యతతో సరసమైన ధరలకు విక్రయించడంతో పాటు అద్భుతమైన షాపింగ్ అనుభూతిని సైతం అందించగలదు. కొత్తగూడెం స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. కొత్తగూడెం పురపాలక సంఘం అధ్యక్షురాలు సీతామహాలక్ష్మీ, మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు విద్యానగర్ మాజీ సర్పంచ్ బానోత్ గోవిందు, మాజీ ఎంపీపీ బదావత్ శాంతి, బదావత్ సుగుణలు ఆత్మీయ అతిథులుగా విచ్చేశారు. సుప్రసిద్ధ తారామణులు నేహాశెట్టి, పాయల్ రాజ్‌పుత్‌లు జ్యోతిప్రజ్వలన చేసి శుభప్రదమైన ఆరంభానికి శ్రీకారం చుట్టారు. కొత్తగూడెం స్థానిక కస్టమర్లకు ఆరంభ ఆఫర్‌గా అన్ని వెరైటీలపైన కాస్ట్ టూ కాస్ట్ సేల్‌ని ఆవిష్కరించారు. 36వ షోరూం ఆవిష్కరణ తర్వాత నేహాశెట్టి షోరూమ్‌లోని అన్ని వయసునసల, తరాల అభిరుచులకు సరితూగే విస్తృత శ్రేణికి చెందిన కలెక్షన్స్ గురించి మాట్లాడారు. ఇక్కడ కొత్తగూడెంలోని సౌత్ ఇండియా షోరూమ్ ఆవిష్కరణలో భాగం కావడం విస్మయం గొలిపే అనుభవం అని, వస్త్రాలంకరణకు సంబంధించి మంచి అభిరుచులు కలిగిన కొత్తగూడెం వాసులు సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వారి ఈ సరికొత్త షోరూమ్‌లో లభించే విస్తృత శ్రేణికి చెందిన వస్త్రాలతో రాబోయే పండుగలు, వివాహ వేడుకలను సంతోషంగా జరుపుకుంటారని, ఇక్కడ లభించే ఆఫర్లను వినియోగించుకొని అనేక ప్రయోజనాలు పొందుతారని ఆశిస్తున్నాను అన్నారు. అనంతరం మరో హీరోయిన్ పాయల్ రాజ్‌పుత్ మాట్లాడుతూ... సౌత్ ఇండియా షాపింగ్ మాల్‌తో చిరకాల అనుబంధాన్ని, అనేక పర్యాయాలు సందర్శించిన సందర్భాలను గురుతత చేసుకున్నారు. ఎప్పటికప్పుడు మారే ఫ్యాషన్లను, విలాసవంతమైన పోకడలను దృష్టిలో ఉంచుకొని ఈ సంస్థ కస్టమర్లకు ఏరువ కావడంలో ఎప్పుడూ ముందుంటుందన్నారు. వివాహం, పండగ, పూజ ఏ వేడుక అయినా అచ్చంగా సరిపోయే వెరైటీలు ఇక్కడ లభిస్తాయని, కొత్తగూడెం వస్త్ర ప్రియులు ఈ మాల్‌ను తప్పక సందర్శించి మీ సరికొత్త అభిరుచులకు సరిపడే వస్త్ర శ్రేణిని పొందండి అన్నారు. అనంతరం సౌత్ ఇండియా షాపింగ్ మాల్ సంస్థ డైరెక్టర్లు సురేష్ శీర్ణ, అభినయ్, రాకేష్, కేశవ్‌లు మాట్లాడుతూ.. శుభారంభానికి విచ్చేసిన ప్రముఖులకు, పెద్దలకు, అత్యుత్తమ షాపింగ్ అనుభూతిని అందించడంలో తమ అంకితభావాన్ని, నిబద్ధతను వివరించారు. రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా వస్త్రాభరణాల విషయంలో వినియోగ దారుల సంతృప్తికి అగ్ర తాంబూలం ఇస్తామని, అందుకే వారి విశ్వాసనీయతను చూరగొన్నామని, అదే తమ సంస్థ విజయరహస్యమని అన్నారు. ముఖ్యంగా నాణ్యత, సరసమైన ధరల విషయంలో మొత్తం రీటైల్ పరిశ్రమలో అగ్రశ్రేణిలో ఉండటం తమకు గర్వకారణమని అన్నారు. దసరా, దీపావళి వేడుకల సందర్భంగా అన్ని రకాల వెరైటీలపై పెద్ద ఎత్తున డిస్కౌంట్లు ఇస్తున్నామని, వినియోగదారులు సంతోషంగా ముందుకు వచ్చి ఈ ఆఫర్లను వినియోగించుకోవాలని కోరారు.

# దారిమళ్ళుతున్న 'పేదోడి' బియ్యం

**-ఆంధ్రాసరిహద్దు ప్రాంతాలే కేంద్రంగా యధాతదంగా కొనుగోళ్ళు**

**-'రూపు'మారి మార్కెట్‌లో తిరిగి ప్రత్యక్షం**



**ప్రజాపంపిణీ వ్యవస్థలో లోపాలు లేకుండా ప్రభుత్వం తీసుకుంటున్నచర్యలన్నీ బుట్టదాఖలు చేస్తూ రేషన్‌షాపుల ద్వారా విక్రయాలు చేపడుతున్న పేదోని బియ్యం అక్రమార్కుల వ్యూహాలతో అడ్డదారుల గుండా సరిహద్దులు దాటుతోంది. రేషన్‌దుకాణాల ద్వారా లబ్దిదారులకు చేరుతున్న బియ్యాన్ని చిరువర్తకులు,వ్యాపారులు కొనుగోలుచేసి చిన్నమొత్తాలుగా ఉన్న సరుకును వారినుండి సబ్‌డివిజన్‌లోని రేషన్‌బియ్యాన్ని గతంలో కంటే మరింత ఉధృతంగా కృష్ణాజిల్లా కు చెందిన మరో బడా వ్యాపారి కొనుగోలు చేసుకుని వెళ్తున్న ఈవ్యవహారంలో అంతుచిక్కని విధంగా అన్నివర్గాలకు సంబంధాలు ఉన్నాయని వెల్లడవుతున్నది.**

మధిర, ప్రభాతవార్త

మధిర సబ్‌డివిజన్ పరిధిలోని బోనకల్, మధిర,ఎర్రుపాలెం మండలాలకు చెందిన రేషన్‌దుకాణాల నుండి ప్రతి నెల పేదవర్గాలకు అందచేస్తున్న బియ్యంలో సుమారు 80శాతంకు పైగానే ప్రజలు తీసుకువెళ్తున్నా వీటిని మరోవిధంగా అమ్ముకుంటున్నారన్నది యదార్థం. అయితే కొంతమంది డీలర్లు కూడా ఈవ్యవహారాన్ని చక్కదిద్దుకుంటూ తమకున్న రాజకీయ,ఆర్థిక ప్రాభల్యాన్ని ఉపయోగించుకుని నిర్బోధంగా బయటపడుతున్నారు. అభిభాజ్య ఆంధ్రప్రదేశ్‌గా ఉన్న సమయంలో కూడా కృష్ణాజిల్లా కేంద్రంగా సరిహద్దుప్రాంతాలకు చెందిన పలువురు వ్యాపారులు కేవలం బోనకల్, మధిర,ఎర్రుపాలెం మండలాల్లో రేషన్‌బియ్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు రవాణా చేసుకునే పరిస్థితి ఉంది. దీనిని యదాతథంగానే ప్రస్తుతం రాష్ట్రం విడిపోయినప్పటికీ పరిస్థితిలో ఎటువంటి మార్పు లేకపోగా, ఇది మరింతవిస్తృతంగా కొనసాగుతున్నదన్న ఆరోపణలకు బలం చేకూర్చేవిధంగా ఇటీవలి ఆంధ్రప్రాంతంలో రెవెన్యూశాఖ, విజిలెన్స్ శాఖలు దాడుల సందర్భంగా పట్టుకున్న తెలంగాణ పిడిఎస్ బియ్యంమే సాక్ష్యంగా చెప్పవచ్చు.

**బినామీ డీలర్ల కనుసన్నల్లో 'గుట్టు'గా సాగుతున్న వైనం :**

మధిర సబ్‌డివిజన్ పరిధిలో ఉన్న రేషన్‌దుకాణాల్లో సింహభాగం బినామీల చేతుల్లోనే కొనసాగుతున్నాయన్న వాదనలున్నాయి. ఈవిషయం సివిల్‌సప్లైవిభాగంతో పాటు జగమంతా తెలిసిందే. వీరిలో కొంతమందికి ఉన్న పలుకుబడితో మంత్రాంగాన్ని అమలుచేస్తూ అధికారయంత్రాంగాన్ని తమ ఆధీనంలో ఉంచుకుంటున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. గ్రామాలనుండి సేకరిస్తున్న బియ్యం అర్ధరాత్రిళ్ళు నిశిరాత్రిల్లో గుట్టుచప్పుడుకాకుండా బియ్యాన్ని తరలించేందుకు ప్రత్యేకమైన వ్యవస్థే కొనసాగుతున్నదంటే అతిశయోక్తికాదేమో. మధిర నియోజకవర్గానికి సరిహద్దుగా ఉన్న ఆంధ్రప్రాంతానికి చెందిన కరుడుగట్టిన వ్యక్తి ఈతతంగాన్ని నెరుపుతున్నాడన్న విషయం తెలిసినా చట్టపరిధిలో తనిఖీలను చేపట్టలేని పరిస్థితి నెలకొన్నదన్న కారణాన్ని పర్యవేక్షణయంత్రాంగం వెల్లడిస్తుండడం ఈవ్యవహారంలో డొల్లతనానికి నిదర్శనంగా చెప్పవచ్చు.

**రూపుమారుతున్న బియ్యం :**

లబ్దిదారుల నుండి ప్రత్యేకించి కాలనీలు, పేదవర్గాల వారు, పట్టణాల్లో ఉన్న మధ్యతరగతి వారి నుండి ఈబియ్యాన్ని సేకరిస్తున్న చిరువ్యాపారులు వీటిని తమకు అనువుగా, అందుబాటులో ఉన్న నాన్‌ట్రేడింగ్ మిల్లులకు, పరవతి ఉన్న ట్రేడింగ్ మిల్లుకు బహిరంగంగానే తరలిస్తున్నారు. ప్రధానంగా ఈబియ్యాన్ని నాన్‌ట్రేడింగ్ మిల్లుల్లో పెద్దనూక, సన్నచిర్‌నూక,తౌడులుగా మార్పు చేస్తున్నారు. మరికొంత బియ్యాన్ని పాలిష్‌రూపంలో సన్నరకాలుగా మార్చి క్వాలిటీ బియ్యంగా మార్చి మిల్లర్లు సొమ్ముచేసుకుంటున్నారు. నూకకు, తౌడుకు మార్కెట్‌లో అధికధరలు పలుకుతుండడం, ప్రత్యేకించి వీటిని ఎగుమతి చేసుకునేందుకు వీలుండడంతో వ్యాపారులు తమ అక్రమ దందాను కొనసాగిస్తూ లక్షల్లో కూడబెట్టుకుంటున్నారు. ప్రభుత్వం కోట్లను ఖర్చుచేసి ఇస్తున్న బియ్యం దళారులు, వ్యాపారులు కోట్లు సంపాదించుకునేందుకు ఉపయోగపడుతున్నా యనడంలో సందేహంలేదు. ప్రభుత్వం నిరుపేదలకు కడుపునిండా తిండిని అందించాలనే ఉన్నత లక్ష్యంతో అమలుచేస్తున్న రేషన్‌బియ్యం పంపిణీ ఆశయమును తూట్లు పొడిచే విధంగా కొనసాగుతున్న ఈదందాపై అధికార యంత్రాంగం దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# గిరిజన దర్బార్‌కు అధికారులు సకాలంలో హాజరుకావాలి: ఐటీడీఏ పీఓ

భద్రాచలం టౌన్,ప్రభాతవార్త:



సోమవారం భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10:30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

# పీహెచ్‌సీలో సిబ్బంది నియామకం

**వార్త ప్రభావం**

దుమ్ముగూడెం ప్రభాతవార్త:




దుమ్ముగూడెం మండలంలోని దుమ్ముగూడెం పీహెచ్‌సీలో సిబ్బంది లేక రోగులు పలు ఇబ్బందులు పడుతున్న దృశ్య ప్రభాతవార్తలో ఈనెల 9వ తేదీన " ల్యాబ్ టెక్నిషియన్ ఖాళీ... ఫార్మసిస్ట్ ఖాళీ " అనే శీర్షికన ప్రభాతవార్తలో కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు దుమ్ముగూడెం పీహెచ్‌సీలో డిప్యూటేషన్‌పై ఫార్మసిస్ట్, స్టాఫ్ నర్స్ నియమించారు. ల్యాబ్ టెక్నిషియన్‌ను కూడా నియమించగా ఇంతవరకు ల్యాబ్ టెక్నిషియన్ ఉద్యోగి బాధ్యతలు చేపట్టలేదు. దుమ్ముగూడెం మండలంలోని 24 గంటలు ఆసుపత్రి అయిన దుమ్ముగూడెం పీహెచ్‌సీలో గత రెండు నెలల క్రితం జరిగిన ఉద్యోగస్తుల సాధారణ బదిలీలో ల్యాబ్ టెక్నిషియన్, ఫార్మసిస్ట్, ఇద్దరు స్టాఫ్ నర్సులు బదిలీలపై వెళ్లడంతో ఖాళీ అయిన ఆ పోస్టులలో ఎవరిని నియమించకపోవడంతో ఆసుపత్రికి వచ్చిన రోగులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. కాగా వార్త పత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందించిన అధికారులు డిప్యూటేషన్‌పై సిబ్బందిని నియమించారు. దీంతో ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్య సేవలు మెరుగయ్యాయి. కాగా ఆసుపత్రికి వచ్చే రోగులకు రక్త పరీక్షలు నిర్వహించేందుకు ల్యాబ్ టెక్నిషియన్‌ను అధికారులు నియమించిన ఇంతవరకు జాయిన్ అవ్వకపోవడంతో రక్తపరీక్షలు చేయించుకునే రోగులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ల్యాబ్ టెక్నిషియన్ కూడా త్వరితగతిన నియమించి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని రోగులు విజ్ఞప్తి చేశారు.

# అభాగ్యులకు అండగా నిలబడిన బంజర గ్రామవాసులు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



మండల పరిధిలోని కృష్ణసాగర్ పంచాయతీ బత్తుల నగర్ గ్రామంలో శనివారం షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం కావడంతో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబం సోడె వెంకటేష్ భార్య గోపమ్మ పిల్లలు అక్షిత్ అంకిత్‌లు నిస్సాయ స్థితిలో కట్టుబట్టలతో రోడ్డున పడటంతో ఆ గిరిజన కుటుంబానికి అండగా నిలబడటం కోసం మోరంపల్లి బంజర గ్రామానికి చెందిన గ్రామవాసులు ఆదివారం బియ్యం, నిత్యవసర సరుకులు, వంట సామాగ్రి, బట్టలు, దుప్పట్లు, కొంత నగదును అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, సారెడ్డి దామోదర్ రెడ్డి, సోము ఆదిరెడ్డి, జక్కిరెడ్డి, మల్లారెడ్డి, బెజ్జం వెంకటరామిరెడ్డి, గాది నర్సిరెడ్డి, గోవిందు, శ్రీకాంత్ పాల్గొన్నారు.